Epaper : Pallevelugu Epaper Stand



లెక్క సరిచేసిన టీమ్‌ఇండియా 2లో

పల్లె ప్రగతి.. ప్రజావెలుగే లక్ష్యం..

# పల్లెవెలుగు

తెలుగు దిన పత్రిక



భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు 5లో

శనివారం | 20 | ఫిబ్రవరి 2021

సంపుటి : 8 | సంచిక : 275 | పేజీలు : 8 | వెల : రూ.4/-

Printed and Published From : Kurnool, Vijayawada, Anantapur, Tirupathi, Nellore, Kadapa



## మహారాష్ట్రలో లాక్‌డౌన్

### మూడు నగరాల్లో విధింపు..విదర్భలో కేసుల పెరుగుదలే కారణం

- ముంబైలోనూ విధించే అవకాశం?
- దేశంలో 12,881 కేసులు.. 101 మరణాలు

**న్యూఢిల్లీ, ముంబై, :** కరోనా కేసులు భారీగా పెరుగుతుండటంతో విదర్భ రీజియన్‌లో ఉన్న యావత్మాల్ జిల్లాలో పది రోజుల లాక్‌డౌన్ అమలు చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం నుంచే లాక్‌డౌన్ అమల్లోకి వచ్చింది. ఇదే ప్రాంతంలో ఉన్న అమరావతి జిల్లాలో శనివారం రాత్రి 8 నుంచి గంటల నుంచి సోమవారం ఉదయం 7 గంటల వరకు లాక్‌డౌన్ కొనసాగనుంది. ఈ నెల చివరి వరకు పాఠశాలలు, కళాశాలలను మూసివే యనున్నారు. కాగా, రాజధాని ముంబైలోనూ లాక్‌డౌన్ విధించే అవ కాశం ఉన్నట్లు తెలుస్తోంది. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని మంత్రి అస్లాం షేక్ తెలిపారు. మరోవైపు మహారాష్ట్రలో బుధవారం 4,787 మందికి వైరస్ నిర్ధారణ అయింది. గురువారం 5 వేలు దాటాయి. కొత్త సంవత్సరంలో ఇవే అత్యధికం. - 2లో

### రూ.5.25 కోట్లు.. బస్సులోనే ఆటగాళ్ల సంబరాలు

**(పల్లెవెలుగు, ) :** తమిళనాడుకు చెందిన యువ బ్యాట్స్‌మన్ షారుఖ్‌ఖాన్ గురువారం జరిగిన ఐపీఎల్ వేలంలో రికార్డు స్థాయిలో ధర పలకడంతో ఆ జట్టు దేశవాళీ ఆటగాళ్లు సంబరాల్లో మునిగి తేలారు. తోటి ఆటగాడిని పంజాబ్ కింగ్స్ ఫ్రాంఛైజీ రూ.5.25 కోట్లకు పెద్ద మొత్తం వెచ్చించి కొనుగోలు చేయడంతో బస్సులోనే కేరింతలు కొట్టారు. ఆ సంతోషకరమైన క్షణాలను వీడియో చిత్రీకరించగా. కెప్టెన్ దినేశ్ కార్తీక్ దాన్ని ట్విటర్‌లో అభిమానులతో పంచుకొన్నాడు.రూ.20లక్షల కనీస ధరతో అందుబాటులోకి వచ్చిన షారుఖ్‌ను పంజాబ్ ఏకంగా రూ.5.25కోట్లకు కొనుగోలు చేసింది. అండర్19 ప్రపంచ కప్, సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ఇటీవల అతడు మెరుపులు మెరిపించడంతో బాగా ప్రాచుర్యంలోకి వచ్చాడు. ఈ నేపథ్యంలోనే ఇతర జట్లు కూడా షారుఖ్‌ను చేజిక్కించుకొనేందుకు ఆసక్తి చూపాయి. ఈ క్రమంలోనే దిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో పోటీపడిన - 2లో




## ఓట్ల లెక్కింపు వీడియో తీయాల్సిందే

### జనరేటర్లు, ఇన్వెర్టర్లు వంటివి ఏర్పాటు



**అమరావతి:** నాలుగో విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ అదనపు మార్గదర్శకాలు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను తప్పనిసరిగా వీడియో తీయాలని స్పష్టం చేశారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ, సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని సూచించారు. ఓట్ల లెక్కింపు వేళ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. జనరేటర్లు, ఇన్వెర్టర్లు వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇతరులను లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పది లోపు ఓట్ల తేడా ఉన్న చోటే రీ కౌంటింగ్‌కు ఆదేశించాలన్న ఎస్‌ఈసీ.. ఓట్ల లెక్కింపు వేళ సమాచారం లీక్ కాకుండా చూడాలన్నారు. లెక్కింపు కేంద్రాల్లో వీడియో ఫుటేజీ భద్రపరచాలని ఎస్‌ఈసీ ఆదేశాల్లో పేర్కొన్నారు.



### ఆ మూడు గ్రామాలు మావే:

**దిల్లీ:** ఒడిశా ప్రభుత్వం దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తమ భూ భాగంలోని 3 గ్రామ పంచాయతీల పేర్లు మార్చి ఏపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తోందని ఒడిశా ప్రభుత్వం పిటిషన్‌లో పేర్కొంది. ఒడిశా పిటిషన్‌పై ఏపీ ప్రభుత్వం తరఫున విజయనగరం జిల్లా కలెక్టర్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. కోటియా పరిధిలోని 3 గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లో భాగమేనని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం గతంలోనూ అక్కడ పంచాయతీ ఎన్నికలు నిర్వహించినట్టు తెలిపారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గం, సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోకి మూడు గ్రామాలు వస్తాయని, ఒడిశా పిటిషన్ కొట్టివేయాలని విజయనగరం కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. - 2లో



## 'విశ్వగురు' భావన సుసాధ్యమే.. మోదీ

- విశ్వభారతి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం
- ప్రధాని నరేంద్ర మోదీ నేడు విద్యార్థులను ఉద్దేశించి
- ప్రజలను కరోనా మహమ్మారి నుంచి కాపాడేందుకు

**కోల్‌కతా:** విశ్వభారతి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నేడు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వీడియో మాధ్యమంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. రవీంద్రుడు స్థాపించిన 'విశ్వభారతి' విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సభలో పాల్గొనటం తనకు ప్రేరణాత్మకంగా, సంతోషదాయకంగా ఉందని తెలిపారు. తాను వ్యక్తిగతంగా హాజరై ఉంటే మరింత బాగుండేదని, కరోనా నియమాల కారణంగా అది వీలు కాలేదన్నారు. భారత్ ప్రపంచానికే గురుస్థానంలో ఉండాలన్న రవీంద్రనాథ్ ఠాగూర్ 'విశ్వగురు' భావనను సుసాధ్యం చేసేందుకు నూతన విద్యా విధానం దోహదపడుతుందన్నారు. రవీంద్రుడు స్థాపించిన 'విశ్వభారతి' జ్ఞానాన్నిచ్చే సంస్థ మాత్రమే కాదని.. స్వయం సమృద్ధి, స్వావలంబన సాధించటం ఎలాగో ఆయన ఈ మహా విద్యాలయం ద్వారా బోధించారన్నారు.వారిరువురూ విద్యావంతులే కానీ..విద్యా రంగంలో సమూల మార్పులను తేనున్న నూతన విద్యావిధానం.. దాని తీరు తెన్నులనే మార్చనుందని మోదీ తన ప్రసంగంలో వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా హింస, భయాలను వ్యాప్తింపచేస్తున్న వారు కూడా విద్యావంతులు, నైపుణ్యం కలవారేనని అయన గుర్తు చేశారు. మరోవైపు ఆస్పత్రులు, పరిశోధనాశాలల్లో తమ ప్రాణాలను పణంగా పెడుతూ ప్రజలను కరోనా మహమ్మారి నుంచి కాపాడేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నదీ విద్యావంతులే అని ఆయన వివరించారు. ఇక్కడ ప్రశ్న భావజాలాన్ని గురించి కాదని.. ఆలోచనా విధానాన్ని గురించి అని ఆయన స్పష్టం చేశారు. అని ఆయన వివరించారు. ఇక్కడ ప్రశ్న భావజాలాన్ని గురించి

## అంతర్వేది రథాన్ని ప్రారంభించిన జగన్

**అంతర్వేది:** తూర్పుగోదావరి జిల్లా అంతర్వేదిలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామిని శుక్రవారం ఏపీ సీఎం జగన్ దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న జగన్‌కు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రథాన్ని సీఎం ప్రారంభించారు. ఈనెల 28 వరకు లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలు జరగనున్నాయి. గతేడాది సెప్టెంబరు 5న అంతర్వేదిలో స్వామివారి ఊరేగింపు రథం దగ్ధమైన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.95లక్షలతో 41 అడుగుల ఎత్తైన నూతన రథాన్ని చేయించింది. నూతన రథాన్ని సీఎం ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కన్నబాబు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## కేసుల వివరాలు మొత్తం ప్రకటించండి



**హైదారబాద్:**కసుల వివరాలు మొత్తం ప్రకటించండి మంథనిలో జరిగిన లాయర్ దంపతుల హత్య నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకురాలు విజయశాంతి తెలంగాణలో నేరస్తులకు లభిస్తున్న రాజకీయ అండపై స్పందించారు. అధికార పార్టీ నేతల అండదండలతో చాలా సందర్భాల్లో నేరం చేసి కూడా ఎందరో శిక్ష లేకుండా బయటపడుతున్నారని, దీనికి ప్రభుత్వం కేసుల విచారణలో శ్రద్ధ వహించకపోవడమే అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇంతవరకూ అప్పీళ్ళకు పోని నేరారోపిత కేసుల వివరాలు మొత్తం ప్రభుత్వం ప్రకటించి, అందుకు కారణాలేమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. - 2లో

## బంగారంపై రుణమా?.. ఇవి గుర్తుంచుకోండి

**పల్లెవెలుగు :**తాత్కాలికంగా ఎదురయ్యే నగదు సమస్యల పరిష్కారానికి బంగారు రుణాలు సహాయపడతాయి. ఈ రుణాలు త్వరగా పొందొచ్చు. బంగారంపై రుణాలను జారీచేసేందుకు బ్యాంకులు కూడా క్రెడిట్ స్కోర్‌లను పరిగణనలోకి తీసుకోవు. బంగారంపై రుణం ఇచ్చేటప్పుడు రుణగ్రహీత తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేయవు. ఇటువంటి రుణాలు చిన్న వ్యాపార యజ మానులకు తాత్కాలిక నగదు సమ స్యలకు లేదా అత్యవసర డబ్బు అవసరమైనప్పుడు సహాయపడతాయి. బ్యాంకింగ్, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీలు) బంగారు రుణాలు అందజేస్తుంటాయి. ఎన్‌బీఎఫ్‌సీలైన మణప్పురం, ముత్తూట్ ఫైనాన్స్ వంటివి బంగారు రుణ వ్యాపారంపైనే దృష్టి సారించాయి కాబట్టి అవి త్వంగారుణాన్నిపంపిణీ చేస్తుం టాయి.ఎన్‌బీఎఫ్‌సీ బ్యాంకులు,బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల మధ్య ఒక ముఖ్యమైన వ్యత్యాసం ఉంది. బ్యాంకుల తక్కువ వడ్డీరేట్లకే - 2లో

# మహారాష్ట్రలో లాక్‌డౌన్!

(మొదటిపేజీ తరువాయి )

ఇందులో విదర్భ ప్రాంతం నుంచే కేసులు ఎక్కువగా ఉంటున్నాయి. అమరావతిలో 230, అకోలాలో 105 మందికి పాజిటివ్ వచ్చింది. మరోవైపు మహారాష్ట్ర జల వనరుల మంత్రి, ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్‌కు కరోనా సోకింది. ఈ నెల 16న ముంబైలో పాటిల్ జన్మదిన వేడుకలు భారీఎత్తున జరిగాయి. ఈ సందర్భంగా ఎవరూ నిబంధనలు పాటించలేదు. మంత్రి ఇటీవల కార్యకర్తలను కలిసేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు. కాగా, దేశంలో బుధవారం 12,1881 మందికి కరోనా నిర్ధారణ కాగా, 101 మంది చనిపోయారు. టీకా పంపిణీలో భారత్.. అమెరికా, యూకే తర్వాత ప్రపంచంలో మూడోస్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గురువారం ఉదయం నాటికి 94.22 లక్షల మందికి వ్యాక్సిన్ వేసినట్లు పేర్కొంది. బుధవారం 4.22 లక్షల మందికి టీకా వేయగా.. వీరిలో 3.30 లక్షల మందికి తొలి డోసు, 92 వేల మందికి రెండో డోసు ఇచ్చినట్లు స్పష్టం చేసింది.టీకా తీసుకోకుంటే కరోనా చికిత్స బంద్‌పంపిణీ మొదలై నెల దాటినా.. సగంమంది ఆరోగ్య రంగ కార్యకర్తలు కూడా టీకా తీసుకోకపోవడంతో కర్ణాటక ప్రభుత్వం కొత్త ఆలోచన చేస్తోంది. వ్యాక్సిన్‌కు ముందుకురాని వారికి భవిష్యత్‌లో కరోనా ఉచిత చికిత్స పొందే వీల్లేకుండా చేయాలని చూస్తోంది. అయితే, ఆరోగ్య కార్యకర్తలందరికీ టీకా ఇచ్చేందుకు ఈ నెల 20 వరకు గడువు ఉండటంతో దీనిపై ప్రభుత్వ నుంచి ఉత్తర్వులు రాలేదు. కాగా, టీకా తీసుకుంటే.. సంతానం కలగదని, మరికొన్ని వదంతులతో కర్ణాటకలో పంపిణీ వేగం అందుకోలేదు. మరోవైపు రాష్ట్రంలోని అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల్లో 65 శాతం మంది వ్యాక్సిన్ వేయించుకున్నారు. వారికంటే విద్యావంతులైన వైద్యులు, నర్సులు మాత్రం అయిష్టత చూపుతున్నారు.

ఎయిర్ సువిధ'లో నమోదు తప్పనిసరి,దేశంలో దక్షిణాఫ్రికా, బ్రెజిల్ స్ట్రెయిన్ కేసులు వెలుగుచూసిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రయాణికులకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. విదేశాల నుంచి వస్తున్నవారు బయల్దేరడానికి ముందే 'ఎయిర్ సువిధ' పోర్టల్‌లో స్వీయ ధ్రువీకరణ పత్రం, ప్రయాణానికి 72 గంటల ముందుగా చేయించుకున్న కరోనా పరీక్ష నెగెటివ్ రిపోర్టును అప్‌లోడ్ చేయాలి. యూకే, యూరప్, మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చేవారు, ఆ దేశాల మీదుగా ప్రయాణించేవారు గత 14 రోజుల ప్రయాణ చరిత్రనూ తెలపాల్సి ఉం టుంది. ఇప్పటికే ప్రయాణంలో ఉన్నవారైతే విమానాశ్రయంలో దిగాక సొంత ఖర్చుతో పరీక్ష చేయించుకోవాలి. ఈ మార్గదర్శకాలు వచ్చే సోమవారం (22వ తేదీ) అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయి. తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు కొనసాగుతాయి.

**130 దేశాలకు టీకా అందలేదు**

ప్రపంచంలో ఇప్పటికీ 130 దేశాలకు ఒక్క డోసు కరోనా టీకా కూడా చేరలేదని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ ఆందోళన వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న టీకాలో 75 శాతం పది దేశాలకే పరిమితమైందని.. ఇది తీవ్ర అసమానత, అన్యాయమని వ్యాఖ్యానించారు. బుధవారం సమితి భద్రతా మండలి ఉన్నత స్థాయి సమావేశంలో గుటెర్రెస్ మాట్లాడారు. వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సహా 13 దేశాల మంత్రులు పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు, ఉత్పత్తిదారులు, నిధులు సమకూర్చగలవారు తదితరులంతా ఏకతాటిపైకి వచ్చి.. 'అందరికీ టీకా' అందేలా తక్షణమే ప్రపంచ ప్రణాళిక అమలుకు తోడ్పడాలని పిలుపు నిచ్చారు. ప్రపంచంలోని పన్నెండు ప్రాంతాల్లో ఉన్న 90 వేల మంది ఐరాస దళాలకు 2 లక్షల టీకాలు ఉచితంగా ఇవ్వనున్నట్లు జైశంకర్ తెలిపారు.

## రూ.5.25 కోట్లు.. బస్సులోనే ఆటగాళ్ల సంబరాలు

(మొదటిపేజీ తరువాయి )

పంజాబ్ కింగ్స్ చివరికి అతడిని సొంతం చేసుకుంది.

అయితే, గురువారం వేలం జరుగుతుండగా తమిళనాడు ఆటగాళ్లంతా విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్ కోసం బస్సులో వెళుతున్నారు. అదే సమయంలో ఆటగాళ్లంతా ఫోన్‌లో వేలం పాటను వీక్షించారు. సరిగ్గా అదే సమయంలో షారుఖ్‌ను పంజాబ్ కొనుగోలు చేయడంతో సంతోషంగా గంతులేశారు. గట్టిగా అరుస్తూ తమ ఆటగాడి ఎదుగుదలపై హర్షం వ్యక్తం చేశారు. కాగా, పంజాబ్ గతేడాది యూఏఈలో జరిగిన 13వ సీజన్‌లో పలు మ్యాచ్‌ల్లో మంచి ప్రదర్శన చేసినా మధ్యలో తడబడింది. మిడిల్ ఆర్డర్‌లో దంచికొట్టే బ్యాట్స్‌మన్ లేక పలు ఓటములు చవిచూసింది. ఈ క్రమంలోనే ఆ జట్టు 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించి 8 ఓటములతో ఆరో స్థానంలో నిలిచింది

**పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసిన ఆటగాళ్లు:**

రిచర్డ్‌సన్ (రూ.14 కోట్లు), మెరెడిత్ (రూ.8 కోట్లు), షారుఖ్ ఖాన్ (రూ.5.25 కోట్లు), హెన్రిక్స్ (రూ.4.20 కోట్లు), మలన్ (రూ.1.50 కోట్లు) ఫాబియాన్ అలెన్ (రూ.75 లక్షలు), జలజ్ సక్సేనా (రూ.30 లక్షలు), సౌరభ్ కుమార్ (రూ.20 లక్షలు), ఉత్కర్ష్ (రూ.20 లక్షలు)

## ఆ మూడు గ్రామాలు మావే:

(మొదటిపేజీ తరువాయి )

ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సమాధానం ఇచ్చేందుకు ఒడిశా ప్రభుత్వం తరఫు న్యాయవాది వికాస్‌సింగ్ నాలుగువారాల గడువు కోరారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆళ్ళగడ్డ,పల్లెవెలుగు :** ఆళ్ళగడ్డ మండలం లో ఈనెల 20వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 10 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ రవికాంత్ చౌదరి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మూడవ శనివారం కారణంగా మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్లలో మెయింటినెన్స్ కారణంగా ఉదయం 8 విద్యుత్ సరఫరా నిలిపివేసి సబ్ స్టేషన్లలో మరమ్మతు పనులు చేయాల్సి ఉంటుందన్నారు.అందువల్ల ప్రజలు వినియోగదారులు, మిల్లు యజమానులు, విద్యుత్ ఆధారిత వ్యాపారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి తమ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# బంగారంపై రుణమా?.. ఇవి గుర్తుంచుకోండి

మొదటిపేజీ తరువాయి )

రుణం మంజూరు చేస్తాయి.ఎన్‌బీఎస్‌సీలు ఎక్కువ మొత్తంలో రుణాలు ఇస్తాయి. మీ బంగారానికి బ్యాంకుల కంటే అవి ఎక్కువ విలువ కట్టడమే అందుకు కారణం. ఉదాహరణకు రుణగ్రహీత దగ్గర 20 గ్రాముల బంగారు హారం ఉందనకుందాం. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ రెండూ రుణగ్రహీతకు బంగారం విలువలో 75 శాతం అందిస్తుంటాయి.బంగారంపై రుణమా?.. ఇవి గుర్తుంచుకోండి



# గోవింద నామస్మరణతో మార్మోగిన టీ లింగందిన్నె గ్రామం

**పల్లె వెలుగు, రుద్రవరం:** పారువేట ఉత్సవాల్లో భాగంగా నరసింహ స్వామి ఉత్సవ పల్లకి టి లింగందిన్నె గ్రామంలోకి చేరుకోగానే భక్తులంతా ముక్తకంఠంతో నమో నారసింహా అంటూ గోవింద నామస్మరణ చేయడంతో గ్రామంలో మారుమ్రోగింది. మండలంలోని తిప్పారెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వామి ఉత్సవ మూర్తులు భక్తులతో ప్రత్యేక పూజలు అందుకున్నారు. అదే రోజు రాత్రి ఉత్సవమూర్తుల పల్లకి టి లింగందిన్నె గ్రామం చేరుకుంది గ్రామ సమీపంలో కి పారువేట పల్లకి చేరుకోగానే సాంప్రదాయబద్ధంగా గ్రామ పెద్దలు గ్రామస్తులు రెవెన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పల్లకీ వద్దకు చేరుకొని పూలమాలలతో ఉత్సవ మూర్తులను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా మేళతాళాలతో గ్రామంలోకి ఆహ్వానించారు. పారువేట పల్లకి గ్రామంలో కి



చేరుకోగానే గోవింద నామస్మరణతో గ్రామమంతా మారుమ్రోగింది ఉత్సవమూర్తులు గ్రామంలో కి రాగానే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# జీవకోటికి.. జీవనాధారం..

**- సూర్యభగవానుడి ఆశీస్సులతో ఆరోగ్యంగా ఉండండి**

**- శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థస్వామిజీ**

**- వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**- స్వామివారిని దర్శించుకున్న పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి, టీడీపీ కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ టీజీ భరత్**

**పల్లెవెలుగు,కర్నూలుబ్యూరో :**సకల జీవ కోటికి.. జీవనాధారం.. సూర్యభగవానుడేనని, ఆయన వల్లే నిత్యం నవచైతన్యం...





ఆరోగ్యం.. సుఖసంతోషాలతో ఉన్నామని శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థస్వామిజీ అన్నారు. నగరంలోని శ్రీ దత్తస్వామి సూర్య దేవాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థస్వామిజీ ఉదయం నుంచి సూర్య దేవుడికి అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం స్వామిజీ భక్తులకు ప్రవచనాలు బోధించారు. సూర్యదేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని, ప్రతిరోజు సూర్యుడిని పూజించాలన్నారు. అంతకు ముందు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్



రెడ్డి సతీమణి విజయమనోహరమ్మ, టీడీపీ కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ టీజీ భరత్ సూర్యభగవానుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థస్వామిజీ ఆశీస్సులు పొందారు. రథసప్తమి వేడుకలకు భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇలాగైతే వన్యప్రాణుల దాహం తీర్చడం ఎలా

**వన్యప్రాణుల పై అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం... సాసర్ ఫీట్ లలో అడుగంటుతున్న నీరు.**



**పల్లె వెలుగు, రుద్రవరం:** ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుండే ఎండలు మండుతున్నాయి అటవీ ప్రాంతంలో ఉన్న వంకలు వాగులలో మండుతున్న ఎండలకు నీరు నిల్వ లేకపోవడంతో వన్యప్రాణులకు కు దాహం తీరే పరిస్థితి కనపడటం లేదు అటవీ ప్రాంతంలో సంచరించే వన్య ప్రాణుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీశాఖ ఉన్నతాధికారులు అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు దాహార్తిని తీర్చేందుకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అటవీ ప్రాంతంలోని పలు ప్రాంతాలలో సాసర్ ఫీట లను ఏర్పాటు చేసింది అయితే ప్రస్తుతం మండుతున్న ఎండల కారణంగా సాసర్ ఫీట్ లలో నీరు అడుగంటి పోతోంది దీంతో ఇలాగైతే వన్యప్రాణుల దాహం తీర్చడం ఎలా అన్న ప్రశ్నలు నెలకొంటున్నాయి. చలమ రేంజ్ పరిధిలోని పెద్దకంబలూరు సెక్షన్ తెలుగు గంగ ప్రధాన కాలువ సమీప ప్రాంతంలో పుణ్య ప్రాణుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన సాసర్ ఫీట్ లో నీరు అడుగంటి పోతోంది. రుద్రవరం రేంజ్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సాసర్ ఫీట్లలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

**వణ్య ప్రాణులపై అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం...**

అటవీ ప్రాంతంలో సంచరించే వన్యప్రాణులకు దాహార్తిని తీర్చేందుకు అటవీ శాఖ అధికారులు సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల్సి ఉంది అయితే అటవీ శాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా అటవీ ప్రాంతంలో ఏర్పాటుచేసిన సాసర్ ఫీట్ల వైపు కన్నెత్తి చూడకపోవడంతో సాసర్ ఫీట్లలో నీరు అడుగంటి పోతోంది దీంతో వన్యప్రాణులకు అటవీ ప్రాంతంలో దాహం తీర్చుకునేందుకు నీరు దొరకక అటవీ ప్రాంతం వదిలి గ్రామాల వైపు వన్యప్రాణులు సంచారం చేస్తున్నాయి. అటవీశాఖ సిబ్బంది అటవీ ప్రాంతంలో రోజు వారిగా సంచరిస్తూ వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు సాసర్ ఫీట్లలో నీరు ఉందా లేదా అని గమనిస్తూ వణ్య ప్రాణుల దాహార్తిని తీర్చేందుకు సాసర్ ఫీట్ల లో నీరు నింపాల్సి ఉంది. సిబ్బంది నిర్లక్ష్యమో లేక అధికారుల పర్యవేక్షణ లోపం వెరసి సాసర్ ఫీట్లలో నీరు అడుగంటిపోతోంది దీంతో అధికారులు వన్యప్రాణుల దాహార్తి పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు అటవీ ప్రాంతంలో ఏర్పాటుచేసిన సాసర్ ఫీట్లను నిరంతరం పరిశీలిస్తూ వాటిలో నిరంతరం నీరు అధికంగా నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వన్యప్రాణుల ప్రియులు కోరుతున్నారు.

# కేసుల వివరాలు మొత్తం ప్రకటించండి

(మొదటిపేజీ తరువాయి )

ఈ విషయమై ఆమె తన ఫేస్‌బుక్ ఖాతా ద్వారా స్పందిస్తూ.."అధికార పార్టీ నేతలు చాలా సందర్భాలలో నిందితులను తప్పించడం, బలహీనమైన చార్జిషీట్లు వేయించి, కేసుల విచారణలో సరైన శ్రద్ధ వహించకపోవడం వల్ల అనేకమంది నేరం చేసి కూడా బయటపడుతున్నారు. అదే విధంగా ఏదో ఒక కోర్టులో శిక్ష పడకుండా తప్పించుకున్న నేరస్తుల కేసులను పై కోర్టులలో అప్పీలు చెయ్యకుండా ప్రభుత్వం లాలూచీ ధోరణితో వ్యవహరించడం అత్యంత దారుణం. విచారణలో తప్పించుకున్న క్రిమినల్స్ మరల దారుణమైన నేరాలకు పాల్పడుతుండటం చూస్తున్నాము. తెలంగాణలో ఇంతవరకూ అప్పీళ్ళకు పోని నేరారోపిత కేసుల వివరాలు మొత్తం ప్రభుత్వం ప్రకటించి, అందుకు కారణాలేమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. ఆ విధంగానైనా ప్రజలకు వాస్తవాలు తెలుసుకునే అవకాశం కలుగుతుంది" అని రాసుకొచ్చారు.

## ప్రజాసేవకే జీవితం అంకితం చేస్తా,ఇంటింటా ప్రచారంలో వైసీపీ అభ్యర్థి

**పల్లె వెలుగు,ఏలూరు:**దెందులూరు మండలం జానంపేట గ్రామంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చల్ల చక్రధరరావు వైసిపి నాయకులు.గ్రామ పెద్దలు.మహిళలు.యువకుల తో కలిసి చక్రధరరావు అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని.ఎమ్మెల్యే కోటార్ అబ్బయ్య చౌదరి మనకు అండగా ఉన్నారని.తమ గుర్తు కత్తెర కు ఓటు వేయాలని ఇంటింటా విస్తృత ప్రచారం చేశారు.దెందులూరు మండలం జానంపేట గ్రామా పంచాయతీని మండలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని. ఈ జీవితం ప్రజాసేవకే అంకిత మన్నరు. మీ ఆదరణ మరువలేనిదని.వైఎస్ఆర్ సర్పంచ్ అభ్యర్థి చక్రధరరావు తెలిపారు.రాష్ట్ర యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల లో భాగంగా అందరికీ అందే విధంగా వాలంటరీ వ్యవస్థ తో పని చేస్తున్న తీరే తన విజయానికి కారణమని.తన గుర్తు కత్తెర గుర్తుపై వేసి సర్పంచ్ గా.తన తోటి వార్డు మె%శీ%బర్లు ను కూడా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ప్రజా సేవకుడిగా అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామంలోని అభివృద్ధి పనులు.ప్రతి ఒక్కరి అందేలా మరియు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపిపి చల్లా రమాదేవి.వైసిపి నాయకులు జానంపేట బాబు.ఎస్సీ నాయకులు యర్రా నాగమల్లేశ్వరరావు.యువకులు.మహిళలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు

## రెండోసారి సర్పంచ్ బరిలో దిగిన దివ్యాంగుడు

**కత్తెర గుర్తు కు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించండి..**



**పల్లెవెలుగు, గోనెగండ్ల:** మండలం గంజహళ్ళి గ్రామ పంచాయతీకి సర్పంచి అభ్యర్థిగా పైయింటి శ్రీనివాసులు పోటీ చేసి మరోసారి తన సేవలు అందించడానికి హేమాహేమీలతో తలపడు తున్నాడు. 90 పైగా దివ్యాంగుడైన ఈ యువకుడు గ్రామంలో ఒక ట్యూషన్ మాస్టర్ గా సేవలు అందించే వారు. తన శిష్యులను గురుకుల పాఠశాల లలో చేర్పించాడు. అతను చూపిన మార్గంలో అనేక మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి డాక్టర్ , ఇంజనీరింగ్, ఫార్మసీ , తదితర కోర్సులను చదివినారు. ఒకప్పుడు ఫ్యాక్షన్ గ్రామంగా పేరు పడిన గంజహళ్ళి గ్రామం నేడు వందల సంఖ్యలో విద్యావంతులు ఉన్నారు . అందులో ఈ దివ్యాంగుడైన శ్రీనివాసులు కృషి చాలా ఉంది. సామాజిక స్పృహ కలిగిన ఇతనికి గ్రామంలో మంచి పేరు వచ్చింది. 2013 లో జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఆనాటి ప్రధాన రాజకీయ పార్టీల మద్దతుదారు లపై విజయం సాధించాడు. ఐదేళ్ళ పాటు సర్పంచిగా తనవంతు సేవలు అందించారు. మరోసారి తెలుగుదేశం పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి గా గంజహళ్ళి గ్రామం సర్పంచ్ స్థానం బి.సి. జనరల్ కేటాయించిన నేపథ్యంలో రెండోసారి తనను కత్తెర గుర్తు పై ఓటు వేసి ఆశీర్వదించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

## నూతన సర్పంచ్ - వైసీపీ నాయకులకు సన్మానం

**పల్లెవెలుగు, రుద్రవరం:** మండల పరిధిలోని పేరూరు గ్రామం సచివాలయంలో నూతనంగా ఎంపికైన సర్పంచ్ దేవదానం తో పాటు వైసిపి నాయకులు శాగం తిరుపతిరెడ్డి బాలనాగిరెడ్డి కృష్ణారెడ్డి లను పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది శుక్రవారం పూలమాలవేసి సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మునయ్య శిరీష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎంపికైన సర్పంచ్ దేవదానం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సచివాలయ సిబ్బంది సర్పంచ్కు అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటు పడతామని సర్పంచ్ దేవదానం వైసిపి నాయకులు శాగన్ తిరుపతిరెడ్డి బాలనాగిరెడ్డి కృష్ణారెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుకు ఓటు వేసి రామాంజినమ్మను గెలిపించండి



**పల్లెవెలుగు, గోనెగండ్ల:** మండల కేంద్రమైన గోనెగండ్లలో స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ సర్పంచ్ నాగేష్ నాయుడు,మాజీ కో ఆప్షన్ మెంబర్ బందే నవాజ్‌లు సర్పంచ్ అభ్యర్థి పూజారి ఓబులయ్య వదిన రామాంజినమ్మ,వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని వీధి వీధినా తిరుగుతూ వైసిపి అభ్యర్థి అయినటువంటి రామాంజినమ్మ కత్తెర గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ తాను సర్పంచుగా ఉన్న హయాంలో ఎక్కువగా గ్రామాభివృద్ధి జరిగిందని, ఖచ్చితంగా తాను బలపరుస్తున్న అభ్యర్థిని గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ప్రజలకు తెలియ జేస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే గ్రామ అభివృద్ధి జరగాలంటే అది వైసీపీ పార్టీతోనే సాధ్యం అవుతుందని, అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు వీలవుతుందని తెలిపారు. వైసిపి అభ్యర్థి అయినటువంటి రామాంజినమ్మకు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు వైఎస్ చైర్మన్ మన్సూర్,భాస్కర్ రెడ్డి, రవి కుమార్ నాయుడు, మురళి నాయుడు,బజారి, మునెప్ప,దొరబాబు నాయుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా



**పల్లెవెలుగు, డోన్:** డోన్ మండలం గోసాల పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ వైసిపి అభ్యర్థి బాలమ్మ ప్రతిపక్ష అభ్యర్థి పై 699 ఓట్లతో బాలమ్మ గెలుపొందడం జరిగింది. గెలుపొందిన బాలమ్మ గోసాల పల్లె ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామాఅభివృద్ధికి కృషి చేస్తా నని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు అలాగే ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు

# పల్లెలకు ఆదాయవనరులు




**పల్లెవెలుగు, కర్నూలు (జిల్లాపరిషత్తు):** పల్లెలు దేశానికి పట్టు గొమ్మలు అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, దేశాభివృద్ధి అంతాగ్రామాలపై ఆధారపడి ఉంది . ప్రస్తుతం గ్రామ పంచాయాతీ ఎన్నికలు జరుగుతున్నాయి. గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు ఎల్లా వస్తాయి.ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతిగ్రామ పంచాయతీకి రాష్ట్రప్రభుత్వగ్రాంట్లు, ఆర్థిక సంఘం నిధులు,ఉపాధిహామీ నిధులు, సాధారణ నిధులతో పాటు వివిధ రూపాల్లో నిధులు వస్తాయి. ఈనిధులను పంచాయతీల తీర్మానాల మేరకు సమర్థవతంగా వినియోగిస్తేనే పల్లెలో వెలుగు కిరణాలు ప్రసరిస్తాయి. జిల్లాలో 970గ్రామ పంచాయితీలు ఉన్నాయి , 2011 గణాంకాల ప్రకారం జిల్లాలో29,37,345గ్రామీణ జనాభా ఉంది.ఏడాది ఆర్థిక సంఘం ద్వారా అన్ని గ్రామ పంచాయితీలకు రూ125 నుంచి 130కాట్ల నిధులు వస్తున్నాయి.ఈ నిధులు ఆరునెలలకు ఒక సారి వస్తాయి. రాజీవ్‌గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీ చట్టం1994 తీసుకొచ్చారు.దీనివల్ల కేంద్రం నుంచి డైరెక్టుగా నిధులు వస్తున్నాయి.పంచాయతీ తీర్మనాల ద్వారా ఈ నిధులు ఖర్చు చేయాలి. ఆదాయం ఖర్చులకు ఏటా ఆడిట్ చేయించి ప్రతి పైసాకు లెక్కలు చూపాలి.

**పన్నుల వసూళ్లలో:** రాష్ట్రప్రభుత్వం వృత్తి పన్ను రూపంలో వసూలు చేసే మొత్తంలో 95శాతం తిరిగి గ్రామ పంచాయితీలకు జనాభా ప్రెరాతి పధికన కేటా యస్తుంది.వినోదపు పన్నును పంచాయితీలకు 60:40 నిష్పత్తిన,గనుల త్రవ్వల ద్వారవచ్చే 25శాతం పంచాతీలకు కేటాయిస్తారు.సాధారణ అవసరాలకు ఒక్కొక్కరికి రూ. 4 ప్రకారం ప్రభుత్వం ఏటాగ్రాంటును ఇస్తుంది.ఏక గ్రీవ ఎన్నికల నిధులు,పన్నుల వసూళ్ళలో ప్రోత్యాహక గ్రాంట్లు ద్వారా నిధులు వస్తాయి.

**ఉపాధిహామీ ద్వారా :** జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా గ్రామ పంచాయితీలకు ఆదాయం వస్తుంది.కూలీల పనిదినాలకు చేసిన ఖర్చులో 40 శాతం నిధులు పల్లెలకు వెనక్కి వస్తున్నాయి.దీని ద్వారా ఎక్కువ మందికి ఉపాధిని చూపాలని, పల్లెలను అభివృద్ధి చెయాలని ప్రభుత్వ ఆదాయం.ఈ నిధుల ద్వారా సి.సి రోడ్లు,డ్రైనేజీ రోడ్లు నిర్మాణాలు చేపట్టాలి.మేజర్ పంచాయతీలకు 90శాతం,మైనర్ పంచాయితీలకు 70శాతం నిధుల కేటాయిస్తారు. పంచాయతీలు తమవాటాచెల్లిస్తే ఈ నిధులు మంజూరు చేస్తారు. ఉదాహరణకు ఒక పంచాయతీలో 1000 జనాభా ఉంటే ఆ గ్రామానికి రూ4.20లక్షల చొప్పున ఐదేళ్లకు సరాసరి రూ21లక్షలు వస్తాయని అధికారులు చెప్పారు.ఈ నిధులను ఆరు నెలలకు ఒక సారి వస్తాయి. వీటిని పంచాయతీల ఖాతాలకు డైరెక్టుగా జమఅవుతాయి, త్రాగునీటి పైపు లైన్ల మరమత్తులు, పారశు ద్ద్యపనులకు ఖర్చు చెయాలి.పంచాయతీలకు ప్రభుత్వం అందించి ప్రోత్సాహకాల సపరేట్ వస్తాయి.

**సాధారణ నిధులు :** ఇంటి పన్నులు, వ్యాపార ప్రకటనల పన్నులు,అక్రమణల రుసుం,లేఅవుట్ల అనుమతులు,భవన నిర్మణాల అనుమతులు,జరెమానాలు చేపల చేరువుల వేలం పాటలు,దిన వారపు సంతల్లో మార్కెట్ సెస్ వసూళ వేలంపాటలు,అద్దెలు ఈ విధంగా పంచాయితీలకు సాధారణ నిధులు సమకూరుతాయి,స్థిరాస్తులు భూముల క్రయ,విక్రయాల రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం7.5శాతం పంచాయితీ ఖాజానాకు చేరుతాయి.

**దేనికెంత ఖర్చు చెయాలి :** సాధారణ నిధుల్లో సిబ్బంది జీతాలకు 30శాతం పారిశు ద్ద్యం,ప్రజా ఆరోగ్యాకి 15శాతం,వీధిదీపాలకు 15శాతం ఖర్చు చెయాలి.రోడ్లు,డ్రైనేజీలకోసం 20శాతం,ఇతర ఖర్చులకు 5శాతం నిధులు వేచ్చించాలని పంచాయతీ అధికారులు పేర్కొన్నారు.

## రెండేళ్లలో కర్నూల్లో అభివృద్ధి లేదు : టి.జి భరత్





**పల్లెవెలుగు, కర్నూలు:** కర్నూలు సిటీలో రెండు సంవత్సరాల్లో అభివృద్ధి ఏమీ జరగలేదని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం ఆయన మౌర్య ఇన్‌లో కార్పోరేటర్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు మాత్రమే ప్రజలకు అందుతున్నాయి తప్ప నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారికి ఓటు వేస్తేనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించి చెప్పి ఓట్లు అడగాలని చెప్పారు. అన్ని పదవులు అధికార పార్టీకి ఇస్తే అభివృద్ధి ఏమీ ఉండదన్నారు. ప్రజా సమస్యలు, అభివృద్ధిపై ప్రశ్నించే టిడిపికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఇక వార్డుల్లో కార్పోరేటర్ అభ్యర్థులు, ముఖ్య నాయకులు కష్టపడి పనిచేసి విజయం సాధించాలని చెప్పారు. సమయం తక్కువగా ఉన్నందున గ్రౌండ్ వర్క్ బాగా చేయాలని చెప్పారు. కొందరు అపోజిషన్ పార్టీ నాయకులు తమ పార్టీ ముఖ్యనాయకులు, కార్పోరేటర్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఫోన్లు చేసి ప్రలోభాలు, బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలా చేయడం అన్యాయమన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇక రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వైపు ప్రజలు ఉన్నారని చెప్పడానికి పంచాయతీ ఎన్నికలే నిదర్శనమన్నారు. కార్పోరేషన్ ఎన్నికల్లో కూడా సత్తాచాటుతామన్నారు.

## మరమ్మతుల నిమిత్తం కరెంట్ బంద్

**పల్లెవెలుగు ,డోన్:** డోన్ 132/33కేవీ ట్రాన్స్కో సబ్ స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్నందున శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంట వరకు డోన్ పట్టణం, డోన్ ,క్రిష్ణగిరి , వెల్దుర్తి ప్యాపిలీ మండలాల సబ్ స్టేషన్ లకు కరెంటు నిలిపి వేస్తున్నట్లు ఎస్ పి డి సి ఎల్ ఈ. ఈ. ఉమాపతి తెలిపారు. ఈ కార్యక్రమం లో డి.ఇ.ఇ. గుర్రము ఎల్లప్ప ఏ. ఈ. చంద్ర శేఖర్ లు పాల్గొన్నారు.ఈ అసౌకర్యం నకు ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

## ఘనంగా రథసప్తమి పూజలు



**పల్లెవెలుగు, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రం లో రథసప్తమి పూజలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రథసప్తమి సందర్భంగా రదశాలవద్ద వేదపండితులు గణపతి పూజ, పుణ్యాహవాచనం, సూర్యాయంత్రస్థాపనం, త్రిచవిధానంతో సూర్యనామస్కారాలు,సూర్యునికి అర్ఘ్యము, మంత్రోక్త క్షిరాన్న నివేదన మొదలగు క్రతువు ల అనంతరం రాధమునకు ఆదిదేవతలు అయిన బ్రహ్మాదిదేవతలను ఆహ్వానం చేసి శుద్ధిచేశారు. అనంతరం రథాన్ని రదశాలనుండి బయటకు లాగారు. ఈ కార్యక్రమంలో ఈఓ మల్లికార్జున ప్రసాద్, ఏ ఈ ఒ ధనుంజయ, సూపర్డెంట్ లు ఈశ్వరరెడ్డి,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేటర్లకు డీలర్లు సహకరించాలి :తహసిల్దార్ అనురాధ



**పల్లెవెలుగు ,చెన్నూరు:** మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా జరగాలంటే యం డి యూ , ఆపరేటర్లు, డీలర్లు సహకారం తప్పనిసరి తహసిల్దార్ బి, అనురాధ అన్నారు శుక్రవారం స్థానిక తాసిల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వీఆర్వోలు, వీఆర్ఏలు, డీలర్లు ఎం డి యు ఆపరేటర్లు సమన్వయంతో పని చేసినప్పుడే ఈ పథకం అమలు విజయమవుతుంది అన్నారు, ఎం డి యు ఆపరేటర్లు, ఏవైనా టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉంటే అక్కడ పంపిణీ ఆలస్యం అవుతున్న దృష్ట్యా, సిగ్నల్స్ ఉన్న ప్రాంతాలలో రేషన్ పంపిణీ చేయాలన్నారు, ఎం డి యూ ఆపరేటర్లు, వెహికల్ ఆపరేటర్లు, ఉదయం 7 గంటల నుండి రేషన్ బియ్యం పంపిణీ చేపట్టాలన్నారు, దీనికి సంబంధించి అందరూ సహకరించాలని ఆమె తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డి టి కృష్ణారెడ్డి, ఆ రైలు, సౌజన్య, వేణుగోపాల్, వి ఆర్ వో లు, వీఆర్ఏలు, వెహికల్ ఆపరేటర్లు, ఎం డి యు లు పాల్గొన్నారు.

## మినుము పంటలో సస్యరక్షణ చర్యల

**పల్లెవెలుగు, వెలుగోడు:**మినుము పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. వెలుగోడు పట్టణంలోని పొలాల్లో జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద మినుము పంట క్లస్టర్ ప్రదర్శన క్షేత్రం లో క్షేత్ర దినోత్సవం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మినుము రైతులకు విత్తనం నాటిన దగ్గరి నుండి పంట నూర్పిడి వరకు తీసుకోవలసిన సాగు మరియు యాజమాన్య పద్ధతులు, కంచే పంటలు వేసుకోవటం, మరియు రసం పీల్చే పురుగుల కొరకు పసుపు పల్లాలు అమర్చటం మొదలైన విషయాలు రైతులకు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రైతులకు రాయితీ మీద వ్యవసాయ పనిముట్లు జేడీఏ. ఉమా మహేశ్వరమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సాలురెడ్డి , కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేతలు డాక్టర్ శ్రీనివాస్ , సుజాతమ్మ , జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని ప్రభవతమ్మ, మండల వ్యసాయాధికారిని సునీత, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పారువేట పల్లకి సేవకు రాహదారుల మరమ్మతులు







**పల్లెవెలుగు, రుద్రవరం:** పారువేట పల్లకి ని సాంప్రదాయబద్ధంగా బోయీలు మోసుకు వెళ్లేందుకు రహదారిని సిద్ధం చేస్తున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి భక్తులకు ఆహ్వానం పలికేందుకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వామి పల్లకిలో కొలువుదీర గా బోయీలు సాంప్రదాయబద్ధంగా పారువేట పల్లకి ని గ్రామాల మీదుగా మోసుకు వస్తారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పారువేట పల్లకి అహోబిలం నుండి బయలుదేరి మొదటగా ఆళ్లగడ్డ మండలం బాచెపల్లె గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వామి భక్తులతో పూజలందుకుంటారు. ఆళ్లగడ్డ రుద్రవరం మండలాల్లోని గ్రామాల్లో పారువేట నిర్వహిస్తూ పల్లకిని బోయీలు మోస్తూ చివరగా రుద్రవరం గ్రామానికి చేరుకుంటారు. పార్వేట లో భాగంగా చివరి మజిలీ అయిన రుద్రవరం గ్రామంలో భక్తులతో పూజలందుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వామి ఉత్సవ మూర్తులు చివరగా అటవీశాఖ కార్యాలయంలో పూజలందుకొని సాంప్రదాయబద్ధంగా పల్లకిని బోయీలు మోస్తూ నడక దారిన రుద్రవరం నుండి నల్లమల్ల తీరం వెంట గండ్లేరు వాగు వద్ద ప్రధాన రహదారి చేరుకొని అక్కడి నుండి అహోబిలం పల్లకిని మోసుకు వెళ్తారు.

**ఈ రహదారి నిర్మాణం పూర్తయితే... పల్లకి మోసుకు వెళ్లేందుకు అనువుగా ఉంటుంది:**

పారువేట చివరి మజిలీలో రుద్రవరంలో పూజలందుకున్న ఉత్సవ మూర్తుల పారువేట పల్లకి పూర్వము పార్వేట ప్రారంభమైనప్పటి నుండి రుద్రవరం నుండి నడక దారిన బోయీలు పల్లకి మోస్తూ అహోబిలం చేర్చాల్సి ఉంది. కాలక్రమేణా నడకదారి పడువాటడవంతో పల్లకిని లారీలో రుద్ర నుండి నరసాపురం మీదుగా అహోబిలానికి చేర్చేవారు. ఈ ఏడాది సాంప్రదాయబద్ధంగా పారువేట పల్లకి నడకదారిలో మోసుకు వెళ్లేందుకు రహదారి మరమ్మతులు వంకలు వాగులు వద్ద కల్వర్టుల నిర్మాణం పనులు శరవేగంగా చేపడుతున్నారు ఈ రహదారి నిర్మాణం పనులు పూర్తయితే సాంప్రదాయబద్ధంగా నడక దారిన మోసుకు వెళ్లేందుకు అనువుగా ఉంటుంది అంతే కాకుండా సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర దగ్గర మార్గం కూడా అవుతుంది.

**23 లక్షల నిధులతో రహదారి, కల్వర్టుల నిర్మాణం:**

సాంప్రదాయబద్ధంగా నడక దారిన పారువేట పల్లకి ని మోసుకు వెళ్లేందుకు రహదారి పనులు శరవేగంగా సిద్ధం చేస్తున్నారు. పూర్వపు ఆచారం సాంప్రదాయ ప్రకారం పారువేట పల్లకి ని నడకదారిలో మోసుకు వెళ్ళాలని భావించిన ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి రహదారి నిర్మాణం చేపట్టేందుకు 23 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తెలిపారు. రహదారి నిర్మాణం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని ఈనెల 28వ తేదీన పారువేట పల్లకి ఈ రహదారి వెంట మోసుకు వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



**పల్లెవెలుగు, వేంపల్లె :** వేంపల్లి ఉర్దూ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా వృత్తి విద్యాధికారి ఎస్. రవి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ హబిబుల్లాతో కలిసి రికార్డులను పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశం నిర్వహించి వారితో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని అన్ని కళాశాలల్లో రెగ్యులర్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అలాగే ప్రతి అధ్యాపకులు సమయపాలన పాటించాలన్నారు. అంతేకాకుండా ఉర్దూ జూనియర్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని, జిల్లాలోనే మొదటి స్థానం వచ్చేలా గుర్తింపు వచ్చేలా విద్యార్థులకు బోధనలు ఇవ్వాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ హబిబుల్లా ఆధ్వర్యంలో అధ్యాపకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంచనాలు తారుమారు.. బరిలో నిలిచేదెవరు!


### పురపాలక పోటీపై ఆసక్తి
### కొన్నిచోట్ల వెనక్కి.. పలుచోట్ల పోటాపోటీ
### అనంత నగరం విహంగ వీక్షణంఅనంత నగరపాలిక,



**అనంతపురం :** వాయిదా పడిన పురపాలక ఎన్నికల ప్రక్రియ ఎట్టకేలకు 11 నెలల తర్వాత తెరపైకి వచ్చింది. గత మార్చిలో జంగాల్సిన మున్సిపల్ ఎన్నికలకు కరోనా ఆడ్డంకిగా నిలిచింది. నామపత్రాల స్వీకరణ పూర్తయిన తరువాత వాయిదా పడ్డాయి. అప్పట్లో నగర మేయర్, మున్సిపల్ ఛైర్మన్ల పీఠాల కోసం వైకాపా, తెదేపా నేతలు తీవ్రంగా పోటీ పడ్డాయి. ఎన్నికలు వాయిదా అనగానే అంతా నిశబ్దం. ఒక్కసారిగా ఎన్నికల ప్రకటన రావడంతో ప్రధాన పార్టీల్లో సమీకరణాలు మొదలయ్యాయి. ఆశావహులు, నాయకుల అంచనాలు తారుమారవుతున్నాయి. అప్పట్లో పీఠం ఆశించిన వారిలో కొందరు స్థబ్దుగా ఉన్నారు. మరికొందరు పార్టీ మారారు. ఇంకొందరు అధ్యక్ష పదవి పోటీ నుంచి తప్పుకొంటున్నారు. కొత్త ముఖాలు తెరపైకొస్తున్నాయి. పంచాయతీ ఎన్నికలు నిమగ్నమైన ఎమ్మెల్యేలు పురపాలికలపై దృష్టిపెట్టారు.పురపాలికల్లో ఇదీ తీరు.హిందూపురం అనంతపురం తరువాత జిల్లాలో హిందూపురం ప్రధాన పురపాలక సంఘం. హిందూపురం ప్రాంతంలో పంచాయతీ ఎన్నికలు ఈ నెల 21న జరుగుతుండటంతో అక్కడ నాయకులంతా గ్రామాలపై ఎక్కువగా దృష్టిసారించారు. వైకాపా తరపున భారతిరెడ్డి, బలరామిరెడ్డి, తెలుగుదేశం తరపున వెంకటస్వామి బరిలో ఉన్నారు. వైకాపా నేతలు సమీకరణలు ప్రారంభించారు. హిందూపురం జనరల్‌కు కేటాయించారు. దీంతో పోటీ కూడా ఎక్కువగానే ఉంది.కదిరి పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ జనరల్ మహిళకు రిజర్వేషన్ కల్పించారు. వైకాపాకు చెందిన ఇద్దరు మైనార్టీ మహిళలు తమ నామపత్రాల్లోనే అర్హత కోల్పోయారు. వైకాపా, తెదేపా రెండు పార్టీలు మైనార్టీలకు ఛైర్మన్ అవకాశం కల్పించేందుకు వ్యూహం రచిస్తున్నారు.ధర్మవరం అధ్యక్ష స్థానం బీసీ మహిళకు కేటాయించారు. అక్కడ 40 వార్డులు ఉండగా 4 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మరో 4 వార్డులు ఏకగ్రీవమవుతాయని సమాచారం. ధర్మవరంలో అనేక వార్డుల్లో పోటీ తక్కువగా ఉంది.తాడిపత్రిజి మున్సిపల్ ఛైర్మన్ పదవి అన్‌రి జర్వులో ఉంది. దీంతో తాజా, మాజీ ఎమ్మెల్యేలు తమ వారసులను బరిలో నిలిపారు. వైకాపాలో మరో కీలకమైన నేత ఎమ్మెల్యే టికెట్టు ఆశించి విఫలమయ్యారు. ఆయన ఛైర్మన్‌గిరి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. బరిలో ఎవరున్నా ఇద్దరి మధ్య తీవ్రమైన పోటీ ఉంది.గుంతకల్లు ఇక్కడ ఎమ్మెల్యే కుమార్తె నైరుతి తెరపైకొచ్చారు. అదే పార్టీకి చెందిన మున్సిపల్ మాజీ ఛైర్మన్ సతీమణి భవాని కూడా ఛైర్మన్ పదవి ఆశిస్తున్నారు. తెలుగుదేశం తరపున జిల్లా పరిషత్తు మాజీ ఛైర్మన్ భార్య అనురాధ, మాజీ ఎమ్మెల్యే సతీమణి వెంకటలక్ష్మి ఛైర్మన్ స్థానం కోసం పోటీ పడుతున్నారు.రాయదుర్గం వైకాపా తరపున నలుగురు ఛైర్మన్ పదవి కోసం బరిలో ఉన్నారు. తెదేపా తరపున ఇద్దరున్నారు. అక్కడ ఇరుపార్టీల నుంచి కుటుంబ సభ్యులతో కూడా నామపత్రాలు దాఖలు చేయించారు.పుట్టపర్తి ఛైర్మన్‌కి వైకాపా తరపున పోటీ పడుతున్న ఇద్దరు కీలక నేతలు ఇటీవల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. తెలుగు దేశం తరపున ఒకే వ్యక్తిపేరు వినిపిస్తోంది.కళ్యాణదుర్గం ఛైర్మన్ బరిలో ఉన్న వైకాపా అభ్యర్థి సూర్యనారాయణరెడ్డి ఇటీవల మరణించారు. దీంతో మరో ఇద్దరు నేతలు తెరపైకొచ్చారు. అక్కడ జనరల్‌కు కేటాయించినా ఆ ఇద్దరు నేతలు తమ సతీమణులను బరిలో నిలిపారు. తెదేపా నాయకులు కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. నగరం కీలకం అనంత నగరపాలక సంస్థలో మేయర్ పీఠం కీలకం. ఛైర్మన్ల కంటే మేయర్‌కు హొదాకు ప్రాధాన్యం ఎక్కువ. దీంతో మేయర్ పదవిని ఆశించేవారూ ఎక్కువే. అధికార పార్టీకి చెందిన నేతలు ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కని వారు, మేయర్ పదవిపై కన్నేశారు. ఇద్దరు కీలకమైన నేతలు మేయర్ పీఠం కోసం సర్వప్రయత్నాలు చేశారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎన్నికలు రావడంతో ఆ పదవిపై సన్నగిల్లారు. ఓ నేత తన నామపత్రాన్ని కూడా ఉపసంహరించుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. తెలుగు దేశం పార్టీకి చెందిన ఓ మాజీ కార్పొరేటరు మేయర్ రేసులో ఉన్నారు. ఆయన ఇటీవల వైకాపాలో చేరారు. ఆయనకు వైకాపా తరఫున బి.ఫాం దక్కుతుందా? లేదా? అని చర్చ సాగుతోంది. వైకాపా తరఫున మైనార్టీకి చెందిన ఓ అభ్యర్థి తెరపైకొచ్చారు.

## విద్యాకిట్‌ల పంపిణీ

**అద్దంకి, పల్లెవెలుగు :** విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందించేందుకు అగస్త్య ఫౌండేషన్ వారు అందించిన కిట్‌లు దోహదపడతాయని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.సుధాకర్ అన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం ప్రాంతానికి చెందిన అగస్త్య ఫౌండేషన్ వారు ఇన్ఫోసిస్ సౌజ న్యంతో జిల్లాలోని 12 ఉన్నత పాఠశా లల విద్యా ర్థులకు కిట్‌లు అంద జేశారు. వివిధ అంశాలపై శాస్త్రీయ అవగా హన పెం చేందుకు, శాస్త్రవేత్తలుగా ఎదిగే ందుకు ఇవి ఉపకరిస్తాయన్నారు. ఉపాధ్యా యులు నూకతోటి సుబ్బారావు, ధర్మవరపు శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొ న్నారు.



విద్యార్థులకు పళ్లాల అందజేత: పర్చూరు: పర్చూరు మండలం ఉప్పుటూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన మధ్యాహ్న భోజన పళ్లాలను... దాత కోడూరి శేషబ్రహ్మచారి గురువారం అందజేశారు. తన తాత, నాయనమ్మ కోడూ రి బ్రహ్మయ్య, సుబ్బాయమ్మ జ్ఞాపకార్థం వీటిని అందజేసినట్లు చెప్పారు. ఈ సంద ర్భంగ ఆయనను ప్రధానోపాధ్యాయుడు జి.శివయ్య, ఉపాధ్యాయులు అభినందిం చారు. రాత పుస్తకాలు.కారం చేడు, స్వర్ణ మండల పరి షత్ పాఠశాల (మెయిన్) విద్యా ర్థులకు బండారుపల్లి వెంకటే శ్వర రావు, అచ్చమాంబ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుడు హేమంత్‌కుమార్ సమకూర్చిన రాత పుస్త కాలను గురువారం పంపిణీ చేశారు. ఎంఈవో ఎంపీ సత్యనారాయణ, ప్రధా నోపాధ్యాయని ఎం.శోభాదేవి, ఉపాధ్యా యుడు కె.సువర్ణ బాబు, అంగన్‌వాడీ టీచర్ పి.శివకు మారి పాల్గొన్నారు.

## ఏపిఎన్జీవో కౌన్సిల్ సమావేశం విజయవంతం చేయండి

### జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసులు ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.ప్రసాద్ యాదవ్



**పల్లెవెలుగు ,పులివెందుల:**ఏపిఎన్జీవో లకు పులివెందులలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు యన్.చంద్రశేఖర్ రెడ్డి ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్ రావ్ మాట్లాడుతూ ఏపిఎన్జీవో రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఏప్రిల్ లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈసమావేశం నకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి హాజరై తారు అన్నారు. ఈసమావేశం కడపజిల్లా లో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి నియోజకవర్గం నుండి ఉద్యోగులు పులివెందుల నుండి బారీగా సమావేశానికి హజరుకావాలని కోరా రు.మార్చిలోనే సమావేశం ఏర్పాటు చేయాలని అనుకున్నామని మున్సిపల్ ఏన్నికల ఉన్నాయికాబట్టి ఏప్రిల్ లో ఈ కౌన్సిల్ సమావేశం ఎర్పాటు చేస్తున్నాము అని వెల్లడించారు.ఉద్యోగులకు రావలసిన డిమాండ్లు

**పీఆర్‌సి వాలని** :సిపియస్ రద్దు ,కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజ్ ,నాలుగో తరగతి ఉద్యోగులు 62సంవత్సరాల సర్వీసు పెంచాలని ,హెల్త్ కార్డులు,ఉద్యోగులందరకి ఇంటిస్థలాలను ఇవ్వాలని పైడిమాండ్లను ముఖ్యమంత్రి గారిచే ఆమోదించుకుందామని తెలియజేశారు.మహిళ ఉద్యోగులకు ఐదురోజులు ప్రత్యేక సెలవులు ఇస్తామని హమి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియ జేసారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాస్ ,ఏపిఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు జి.వెంకటరెడ్డి ,సంయుక్త కార్యదర్శి యమ్. విజయ కుమార్,పులివెందుల అధ్యక్షుడు జి.జగనాథరెడ్డి ,కార్యదర్శి క్రిష్ణారెడ్డి ,స్టేట్ కౌన్సిలర్ పద్మనాభరావ్ ,తాలూకా నాయకులు సిద్దయ్య ,కిషోర్ కుమార్రెడ్డి,రమణమ్మ ,సూర్యుడు, బాబాసింగ్ జగన్ మోహన్ రెడ్డి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏడో విడతకు అరకోటి

### ఏడో విడతకు అరకోటి
### నర్సరీల్లో హరితహారం మొక్కల పెంపకం



**ఖమ్మం :** సంచుల్లో విత్తనాలు నాటుతున్న కూలీలుఏడో విడత హరితహారానికి సన్నద్ధం అవుతున్నారు. మొక్కలు నాటేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో 50లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఇందు కోసం ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని పంచాయతీల్లో, అటవీ శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో నర్సరీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉపాధి నర్సరీల్లో మొక్కల పెంపకానికి అవసరమైన ప్లాస్టిక్ సంచుల్లో మట్టి నింపడం, విత్తనాలు నాటే పనులు దాదాపు పూర్తి చేశారు.సిద్ధం చేసేది 80లక్షలు..హరితహారం కోసం జిల్లాలోని 584 గ్రామ పంచాయతీల్లో తొలుత 5 వేల చొప్పున మొక్కల పెంపకం చేపట్టాలని నిర్ణయించారు. తదుపరి దీనిని 10వేలకు పెంచారు. గతేడాది మిగిలిపోయిన వాటితో కలిపి జిల్లా వ్యాప్తంగా మొత్తంగా 80లక్షల మొక్కలు హరితహారం మొదలయ్యే నాటికి సిద్ధం చేయాలని నిర్దేశించారు.ఈసారి చింతకు ప్రాధాన్యం గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఇంటింటా చింత చెట్లు పెద్ద సంఖ్యలో కనిపించేవి. కొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో మినహా ప్రస్తుతం 70శాతానికి పైగా చింతచెట్లు క్షీణించాయి. దీంతో గ్రామీణులు సైతం చింతపండు అధిక ధరకు కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో ఐదో విడత హరితహారంలో చింతచెట్ల పెంపకానికి ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాలో రహదారుల పక్కన కనీసం 20 కి.మీ. పొడవున 5లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధం చేస్తున్నారు.


## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సూర్యాపేట,పల్లెవెలుగు :** న్యాయవిభాగం, హుజూర్‌నగర్, తుంగతుర్తి, కోదాడ రూరల్, మఠంపల్లి, న్యూస్‌టుడే: హైకోర్టు న్యాయవాదులు గట్టు వామనరావు, నాగమణి దంపతుల హత్యకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడుతున్న న్యాయ వాదులపై దాడి, హత్యలకు పాల్పడటం దారుణమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. న్యాయవాద దంపతులకు మఠంపల్లి మండలం పెదవీడులో ప్రజా హితం సేవా సంస్థ. ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.



## కొత్తగా 12 మందికి కరోన

**గుంటూరు ,పల్లెవెలుగు :** జిల్లాలో కొత్తగా 12 మందికి కరోనా వైరస్ సోకింది. వీటితో కేసుల సంఖ్య 75,643కు పెరిగాయి. 74,928 మంది కోలుకున్నారు. మొత్తం 671 మంది మరణించారు. ప్రస్తుతం 44 మంది చికిత్స పొందుతున్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ బులెటిన్ మేరకు: మంగళగిరి-2, మేడికొండూరు-1, గుంటూరు-4, దాచేపల్లి-1, వెల్దుర్తి-1, చిలకలూరిపేట-1, రేపల్లె-1, చుండూరు-1.2,265 మందికి టీకా జిల్లా వ్యాప్తంగా గురువారం 78 కేంద్రాల్లో 2,265 మందికి కరోనా వ్యాక్సిన్ మొదటి డోస్ ఇచ్చారు. ఇప్పటివరకు మొత్తం 31,828 మందికి టీకా వేశారు. గత ఐదు రోజుల్లో టీకా అనంతరం స్వల్పంగా ఇబ్బంది కనిపించిన ఐదుగురిలో ఇద్దరిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. తాజాగా మరో ఇద్దరు జీజీహెచ్‌లో చేరారు. ప్రస్తుతం సర్వజనాసుపత్రిలోని ప్రత్యేక వార్డులో ఐదుగురు చికిత్స పొందుతున్నారు. గురువారం రెండో డోసు 1,458 మందికి ఇచ్చారు.



## అధికారుల సంఘం 2021 డైరీ ఆవిష్కరణ

**కడప,పల్లెవెలుగు:**కడప జిల్లా ఎస్పీ శ్రీకే.కే. ఎన్అన్బు రాజన ఐపియస్ .పోలీసు సంక్షేమానికి పెద్దపీట..జిల్లా ఎస్పీ కే. కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ .కడప, పల్లెవెలుగు క్రైమ్: కడప జిల్లా పోలీసు అధికారుల సంఘం - 2021 సంవత్సరం డైరీ ని జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ శ్రీ కే.కే.ఎన్ అన్బు రాజన్ ఐపి యస్ శుక్రవారం ఆవిష్క రణ చేశారు. జిల్లాలో పోలీ సుల సంక్షేమానికి అన్ని విధా లా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసుల సంక్షే మానికి సంబంధించిన పద్్కాలు, జి.ఓ లతో పాటు సమగ్ర సమాచారం డైరీ లో పొందు పరచడం అభినందనీయమని ఎస్.పిపేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ (పరి పాలన) ఎం.ఖాసిం సాహె బ్, అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) ఎం.దేవ ప్రసాద్, ఎ.ఆర్ అద నపు ఎస్పీ రిషికేశవ రెడ్డి, ఎ.ఆర్ డి.ఎస్.పి రమణయ్య, ఎ.ఓ డి. వెంకటేశ్వర రావు, జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు దూ లం సురేష్, గౌరవ అధ్యక్షులు నర్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జనరల్ సెక్రటరీ యోగయ్య, ఉపా ధ్యక్షులు శంకర్, జగన్మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రఘు నాథ రెడ్డి, ట్రెజరర్ గంగరాజు, ఈసీ మెంబర్స్ ఏప్రిన్, దామో దర్ రెడ్డి, వెంకట్ యాదవ్ మరి యు స్టేట్ కో ఆప్షన్ మెంబర్ లు బండారు రామకృష్ణ,



## బ్రహ్మోత్సవా అన్నదాన కార్యక్రమం

**కడప,పల్లెవెలుగు :**ఉక్కాయపల్లె రాజా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.దేవుని కడప బ్ర హ్మోత్సవాల్లో భాగంగా రథం్ప్తమి పురస్కరిం చుకొని. దేవుని కడపలో అన్నదాన కార్యక్ర్మాన్ని గత 33 సంవత్సరాలుగా వుక్కయ్యపల్లి రాజా నిరంతరంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.అన్నదాన కార్యక్రమంలో దాదాపు ఐదు వేల మంది పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం చేసిన భక్తులందరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన రాజా.



## బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్

**కడప పల్లెవెలుగు:** బీజేపీ రాష్ట్ర నాయకులు బండి ప్రభాకర్ కడప నగరంలోని 42 వ డివిజన్ లో విస్తృత ప్రచారం.42 వ డివిజన్ లో కార్పొరేటర్ గా బీజేపీ అభ్యర్థికి ఓట్లు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటా ప్రచారం..మార్పు కు అవకాశం ఇచ్చి ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవాలని సూచన.పెద్ద ఎత్తున ప్రచారం లో పాల్గొన్న బీజేపీ రవీంద్రనగర్ మండల మహిళా మోర్చా, బీజేపీ శ్రేణులు



పల్లెవెలుగు



## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ తగదు



**శ్రీకాకుళం, పల్లెవెలుగు :** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ తగదని తగదని, ఆ ఆలోచనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.చంద్రపతిరావు డిమాండు చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలోని జ్యోతీరావ్ పూలే విగ్రహం వద్ద ఆ సంఘం నాయకులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా ఏర్పాటైన పరిశ్రమను నష్టాల సాకుతో ప్రైవేటీకరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో బి.దేవభూషణరావు, బి.కృష్ణ, వి.కృష్ణచంద్ పాల్గొన్నారు. ? విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ శ్రీకాకుళం నగరంలోని ఏడురోడ్ల కూడలిలో అఖిలపక్ష నాయకులు చేపట్టిన నిరాహార దీక్షా శిబిరాన్ని ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు సంఘీభావం తెలిపారు.

# మరోసారి తెరపైకి వాట్సాప్ కొత్త పాలసీ



**ఇంటర్నెట్ డెస్క్:** వాట్సాప్ నూతన గోప్యతా విధానంపై మరోసారి యూజర్స్‌కి వివరణ ఇచ్చింది. అలానే తాము కొత్తగా తీసుకొస్తున్న నియమనిబంధనలను యూజర్స్ అంగీకరించాలని కోరింది. ఇందులో భాగంగా గోప్యతా విధానానికి సంబంధించిన సమాచారాన్ని బ్యానర్ రూపంలో మే 15 తేదీ నుంచి యూజర్‌కి కనిపించేలా వాట్సాప్‌లో డిస్‌ప్లే చేయనున్నారు. ఈ సమాచారాన్ని యూజర్స్ క్షుణ్ణంగా చదివి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వాట్సాప్ తాజా ప్రకటనలో కోరింది. "గత కొద్ది రోజులుగా వాట్సాప్ నూతన గోప్యతా విధానంపై అసత్యాలు ప్రచారంలో ఉన్నాయి. ఇప్పటికే దీనిపై మేం అధికారిక ప్రకటన చేశాం. కేవలం వాట్సాప్ బిజినెస్ ఖాతాలకు సంబంధించిన సమాచారం మాత్రమే ఫేస్‌బుక్‌తో పంచుకుంటాం. అది కూడా యూజర్ అనుమతితోనే. వ్యక్తిగతంగా జరిగే సంభాషణలకు ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్ట్ ఉంటుంది కాబట్టి వాటిని వాట్సాప్ చదవడం, విన డం చేయలేదు" అని మరోసారి స్పష్టం చేసింది.అలానే ఇతర మెసేజింగ్ యాప్‌లపై కూడా వాట్సాప్ తన అసహనాన్ని వ్యక్తం చేసి ంది. "యూజర్స్ ఇతర యాప్స్ ఉపయోగించాలా వద్దా అనేది వారి స్వీయ నిర్ణయం. కానీ ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఫీచర్ లేకు ండా యూజర్స్ డేటాను చూడట్లేదు అని ప్రచారం చేసే యాప్‌ల గురించి యూజర్స్ ఆలోచించాలి. వినియోగదారులు ఎల్లప్పుడూ నమ్మ కమైన, భద్రతకు ప్రాధాన్యం ఉన్న యాప్‌లను ఉపయోగి ంచేందుకే మొగ్గు చూపుతారు" అని తెలిపింది. కొద్ది రోజుల క్రితం వాట్సాప్ నూతన గోప్యతా విధానాన్ని తీసుకొస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా యూజర్స్ వ్యక్తిగత సమాచారంతోపాటు ఐపీ అడ్రస్ వంటి వివరాలను ఫేస్‌బుక్‌తో పంచుకుంటారంటూ కొత్త గోప్యతా విధానంపై భారత్ సహా అంతర్జాతీయంగా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఫిబ్రవరి 8 నుంచి అమలు చేయాలనుకున్న ఈ విధానాన్ని మే 15కు వాయిదా వేసింది. మరోవైపు ప్రైవసీ పాలసీలో మార్పులను ఉపసంహరించుకోవాలని వాట్సాప్‌ను కేంద్రం ఆదేశించింది. ఏకపక్షంగా చేసిన ఈ మార్పులు ఆమోదయోగ్యమైనవి కాదని తెలిపింది. దీంతో మరోసారి కొత్త పాలసీపై యూజర్స్‌ని ఒప్పించే ప్రయత్నం చేసేందుకు వాట్సాప్ సిద్ధమయింది.

## ఘనంగా రథ సప్తమి వేడుకలు

### వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



**పల్లెవెలుగు,చెన్నూరు :** లో వెలసిన శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి . ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని ఆలయ కమిటీ, అద్భుతంగా అలంకరించడం జరిగింది, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను చేశారు. తెల్లవారుజామున మూడు గంటలకు స్వామివారి కి పంచామృత అభిషేకము, 4 గంటలు ప్రత్యేక పుష్పాలంకరణ, ఐదు గంటలకి భక్తులకు స్వామి దర్శనం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే , అభిజిత్ లగ్నంలో ఉదయం 11, నుండి 12 గంటల లోపు గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు, అనంతరం 12 గంటల నుంచి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం గావించారు. అలాగే సాయంత్రం కన్నుల పండుగగా గ్రామోత్సవము నిర్వహించారు, అదేవిధంగా చెన్నూరు సరస్వతి నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రథసప్తమి పురస్కరించుకుని ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా ఆలయ కమిటీ నిర్వహించారు, వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు, భక్తులు కామినేని రామయ్య, ఎదురూరు రమణ గర్ల కుటుంబ సభ్యులు స్వామివారి కళ్యాణం, నిర్వహించారు అదేవిధంగా,, గ్రామోత్సవం నిర్వహించారు, నెల్లూరు రాజోలి శ్రీను ఆధ్వర్యంలో కోలాటం, నిర్వహించారు,

# పుర ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు



పెడన: ఎన్నికల విభాగంలో విధుల్లో ఉద్యోగులు

**పెడన, పల్లెవెలుగు :** పెడన పురపాలిక సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. కార్యాలయంలోని మొదటి అంతస్తులో ఎన్నికల ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. సీనియర్ ఉద్యోగులు డీవీఎస్ సుందరం, బీఎస్ఎస్ మీనాకుమార్‌ను అధికారులు ఇన్ ఛార్జులుగా నియమించారు. మార్చి 2వ తేదీన ప్రారంభం కానున్న నామినేషన్ల ఉపసంహరణలు, 10వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల అధికారులకు ప్రతిపా దనలను సిద్ధం చేసి మచిలీపట్నంలోని జాయింట్ కలెక్టర్ (ఆసరా, అభివృద్ధి) కార్యాలయానికి పంపించారు. పట్టణంలోని 23 వార్డులను 6 క్లస్టర్లుగా విభజించి గత మార్చిలో నామినేషన్లు స్వీక ిరించారు. అప్పట్లో ఎన్నికల అధికారితోపాటు అదనపు ఎన్నికల అధికారి, సహాయ అధికారులను నియమించి నామినేషన్ల స్వీకరణ బాధ్యతలను అప్పగించారు. అప్పుడు విధులు నిర్వర్తించిన 21 మంది అధికారుల్లో ఇద్దరు ఉద్యోగ విరమణ పొందారు. నామినేషన్ల ఉపస ంహరణ ప్రక్రియ నుంచి కౌంటింగ్ వరకు గెజిటెడ్ స్థాయి అధి.కారులు బాధ్యతలు నిర్వర్తిస్తారు.153 మంది పోలింగ్ సిబ్బంది: పురపాలక సంఘంలోని 23 వార్డులకుగాను 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణకు 153 మంది పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు అవసరమని ప్రతిపాదనలు పంపారు. పట్టణంలోని 9 వార్డుల్లో అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించి అక్కడ అదనపు పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించను న్నారు.జోనల్ అధికారుల నియామకం ఎన్నికల ప్రవర్తనా నియ మావళిని అమలు చేసేందుకు నలుగురు జోనల్ అధికారులను నియమిస్తున్నారు. మొత్తం పట్టణాన్ని రెండు జోన్లుగా విభజించి పర్యవేక్షిస్తారు. ఒక్కో జోన్‌లో మేజిస్టీరియల్ అధికారాలు ఉన్న ఒక అధికారితోపాటు ఒక ఏఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉంటారు.

**99 నామినేషన్లు:** గత మార్చి 14న ఎన్నికల ప్రక్రియ ముగిసేనాటికి పట్టణంలోని 23 వార్డులకు 99 నామినేషన్లు దాఖలయ్యాయి. వైకాపా 47, తెదేపా 46, సీపీఎం 1, జనసేన 2, స్వతంత్రులు 2, కాంగ్రెస్ నుంచి ఒకరు నామినేషన్లు దాఖలు చేయగా పరిశీలనలో అర్హతసాధించారు.

**తిరువూరు:** పురపాలక సంఘం పాలకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిషనర్ కేవీఎస్ఎన్ శర్మ తెలిపారు. మార్చి 10న జరిగే పోలింగ్ నిమిత్తం కేటాయించిన కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. టీపీవో శర్మ, ఏఈ హరీశ్ పాల్గొన్నారు.

## ఉన్నావ్‌లో మరో ఘోరం

### ఇద్దరు దళిత బాలికల మృతి



**పల్లెవెలుగు,లఖ్‌నవూ :** ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో మరో ఘోరం చోటుచేసుకుంది. పశుగ్రాసం కోసం బాబుహరా గ్రామం సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లిన 15 ఏళ్లు, 14 ఏళ్లు, 16 ఏళ్ల వయసున్న ముగ్గురు బాలికల్లో ఇద్దరు అనుమానాస్పదంగా మర ణించిన సంఘటన సంచలనం రేకెత్తించింది. బుధవారం అడవికి వెళ్లిన బాలికలు చీకటి పడినా ఇళ్లకు రాకపోయేసరికి కుటు ంబసభ్యులు వారి కోసం వెతుకుతుండగా దట్టమైన పొదల్లో ముగ్గురూ అపస్మారక స్థితిలో కనిపించారు. వెంటనే స్థానిక సామా జిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే ఇద్దరు చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. మరో బాలిక పరిస్థితి విషమంగా ఉండ డంతో కాన్పుర్ ఆసుపత్రిలో చేర్పించారు. విష ప్రయోగం జరిగిందా అన్న కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.యోగీ సర్కారుపై మండిపడ్డ కాంగ్రెస్ ఉన్నావ్ ఘటనపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా, బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌లు.. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# జనన నమోదు కాలపరిమితి మరో 5 సం లు పెంపు

**పల్లెవెలుగు, కడవ :** జనన నమోదు పత్రంలో తమ పిల్లల పేరు నమోదు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం మరో 5 సంవత్సరాల కాల పరిమితిని పెంచుతున్నట్లు ఆదేశాలు జారీ చేసిందని జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుత నిబంధ నల ప్రకారం పేరు లేకుండా జనన నమోదు జరిగితే ఆ జన్మించిన తేదీ నుండి 12 నెలల కాలపరిమితి లోపు ఆ బిడ్డ తల్లిదండ్రులు లేక సంరక్షకులు వ్రాతపూర్వకంగా లేక నోటి మాటలతో గాని జనన నమో దు కు బాధ్యులైన రిజిస్ట్రార్ కి సంబంధిత సమాచారాన్ని అందించి సద ారు బాలుడు బాలిక పేరు చేర్చి ధ్రువపత్రాన్ని పొందాలి కానీ తాజా ఉత్త ర్వుల ప్రకారం నమోదు పత్రం లో పేరు నమోదు చేయుటకు ఈ కాలపరిమితి మరో 5 సంవత్సరాల మేరకు పెంచినట్లు వెల్లడిం చారు. తద్వారా 21-01-2026 2తేదీ వరకు అంటే 21-01-2026 తేదీ తర్వాత జన్మించిన పిల్లవాడి పేరును 21-01-2026 తేదీ లోపల 15 సంవత్సరాల కాల పరిమితికి లోబడి జనన నమోదు పత్రం లో పేరు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు వివరించారు. జనన మరణాలను నమోదు చేయుట వలన జనన మరణ ధ్రువపత్రాలు పొందుటకు అవకాశం ఉంటుందని పాఠశాల మరియు కళాశాల లో ప్రవేశం, ఉద్యోగంలో చేరినప్పుడు, ఓటరు నమోదు, డ్రైవింగ్ లైసెన్స్,పాస్పోర్టు తయార, విదేశాలకు వెళ్ళుటకు కావలసిన వీసా మొదలగునవి పొందుటకు కొన్ని న్యాయ మరియు చట్టపరమైన సందర్భాలలో జనన ధ్రువపత్రం చాలా అవసరమని కాబట్టి ఇప్పటి వరకు తమ పిల్లల పేర్లను జనన పత్రంలో నమోదు చేసుకోని వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల పేర్లు చేర్చుకుని జనన ధ్రువపత్రం పొందాలని కోరారు.

## కడపలో జిల్లాస్థాయి రైఫిల్ షూటింగ్ ప్రారంభం





**పల్లె వెలుగు,కడప :** జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలు కడ పలోని జాకీర్ రైఫిల్ షూటింగ్ అకాడమీ లో ప్రారం భమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ సోహెల్ మాట్లాడుతూ కడప నగరంలో జాకీర్ రైఫిల్ షూటింగ్ అకాడమీ ప్రారంభించడం శుభపరిణామం అని అన్నారు. ఈ అకాడమీ లో చాలామందికి తమ ప్రతిభ కనపరిచే అవకాశం లభించిందన్నారు. అనంతరం విద్య సాధన కళాశాల డైరెక్టర్ మ న్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కడప లో మొట్టమొదటిసారిగా అకాడమీ ప్రారంభించడం చాలా సంతోషి ంచదగ్గ విషయం అన్నారు. కడప లోనే కాకుండా రాయలసీమలోని ప్రతి విద్యార్థి రైఫిల్ షూటింగ్ అకాడమీలో శిక్షణ పొంది రాయలసీమ రత్నాలుగా నిరూపించుకునే అవకాశం కల్పించినందుకు అకాడమీ వ్యవస్థాపకులు ఎం ఏ రసూల్ మరియు జాకీర్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం అకాడమీ స్థాపకుడు జాకీర్ మాట్లాడుతూ తనకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రామాలలో కవాతు నిర్వహించిన పోలీసుఅధికారులు



**పల్లెవెలుగు,పులివెందల :** రూరల్ పులివెందుల మండలపరిధిలో ఈ నెల 21న నిర్వహించనున్న ఎన్నికల సందర్భంగా శుక్రవారం పోలీస్ అధికారులు కవాతు నిర్వహించారు. అందులో భాగంగా అర్బన్ సిఐ భాస్కర్రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని చంద్రగిరి,మొట్నుతలపల్లి,ఈ.కొత్తపల్లి గ్రామాలలో స్పెషల్ పోలీసులతో గ్రామాల్లోని పరిసర ప్రాంతాలను పరిశీలించారు . ఈ సందర్భంగా సిఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని పేర్కొన్నారు .ప్రజలను శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.ఓటు హక్కు వినియోగించ నివ్వకుండా అడ్డుపడుతూ భయాందోళనకు గురి చేస్తే అటువంటివారిని పోలీసుల దృష్టికి తీసుకు రావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి,ఏఎస్ఐలు స్వామి, వేణుగోపాల్,స్పెషల్ పార్టీ పోలీసులు అధికారులు, కానిస్టేబుల్స్ పాల్గొన్నాం

# కుంగుబాటుకు గురైన విరాట్ కోహ్లీ

### ఏకాకి అయ్యానని బాధపడ్డ పరుగుల రారాజు



**దిల్లీ:** ఇంగ్లాండ్‌లో 2014లో పర్యటించినప్పుడు కుంగుబాటుకు గురయ్యానని టీమ్ఇండియా సారథి విరాట్ కోహ్లీ అన్నాడు. బ్యాటింగ్‌లో వరుసగా విఫలమవ్వడంతో 'ప్రపంచంలో నేనొక్కడినే ఒంటరి' అని బాధపడ్డానని తెలిపాడు. ఇంగ్లాండ్ మాజీ ఆటగాడు మార్క్ నికోలస్ నిర్వహించిన 'నాట్ జస్ట్ క్రికెట్' పాడ్‌కాస్ట్‌లో తన జీవితంలో కఠిన దశగురించి వివరించాడు. ఆ సిరీసులో ఐదు టెస్టుల్లో కోహ్లీ వరుసగా 1, 8, 25, 0, 39, 28, 0, 7, 6, 20 పరుగులు మాత్రమే చేశాడు. పది ఇన్నింగ్సుల్లో 13.50 సగటు మాత్రమే సాధించాడు. ఆ పర్యటన తర్వాత ఆసీస్‌కు వెళ్లిన విరాట్ అక్కడ 692 పరుగులు చేసి తిరిగి ఫామ్‌లోకి వచ్చిన సంగతి తెలిసిందే.కుంగుబాటుకు గురయ్యారా అన్న ప్రశ్నకు విరాట్ 'అవును. అయ్యాను' అని జవాబిచ్చాడు. 'పరుగులు చేయలేకపోతున్నామని తెలిసిన అనుభూతి గొప్పదేం కాదు. ప్రతి క్రికెటర్ ఏదో ఒకదశలో తన నియంత్రణలో ఏదీ ఉండదని అనుకుంటాడు. అప్పుడు నా జీవితంలో అండగా నిలిచేవాళ్లున్నా ప్రపంచంలో నేను ఒంటరినని అనిపించేది. మాట్లాడేందుకు మనుషులు లేరని కాదు. నా మనసులో ఏముందో పూర్తిగా అర్థం చేసుకొనే నిపుణుడు లేరనిపించింది. నిజానికి ఇది పెద్ద విషయం. ఈ పరిస్థితిలో మార్పు చూడాలనుకున్నా' అని కోహ్లీ అన్నాడు.కరీర్‌ను నాశనం చేయగల మానసిక ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకూదని విరాట్ తెలిపాడు. 'నాకిలా అనిపిస్తోంది. నిద్రపోవడమూ కష్టంగా ఉంది. పొద్దున్నే లేవాలనిపించడం లేదు. నాపై నాకు నమ్మకం ఉండటం లేదు. వీటిని పోగొట్టుకోవడానికి నేనేం చేయాలి? అని చెప్పుకొనేందుకు ఒకరు ఉండాలి. కొందరు ఇలాంటి అనుభవాలతోనే సుదీర్ఘ కాలం గడుపుతారు. ఒక్కోసారి క్రికెట్ సీజన్ అంతా ఇలాగే బాధపడతారు. దాన్నుంచి తప్పించుకోలేరు. ఇలాంటప్పుడు నిపుణుల సహాయం అవసరమని నిజాయతీగా చెప్పగలను' అని అతడు పేర్కొన్నాడు.1990ల్లో టీమ్ఇండియాను చూసి క్రికెట్లోకి రావాలని బలంగా నిర్ణయించుకున్నానని విరాట్ తెలిపాడు. '90ల్లోని భారత జట్టు నా ఊహాత్మక శక్తిని ప్రేరేపించింది. నమ్మకం, నిర్ణయం ఉంటే అద్భుతాలు జరుగుతాయని నన్ను నేను విశ్వసించాను. దేశం తరఫున ఆడా లన్న జ్వాల రగిలింది' అని అతడు వెల్లడించాడు. '18 ఏళ్ల వయ సులో మా నాన్న మరణించారు. ఆ సంఘటన నాపై విపరీతంగా ప్రభావం చూపించింది. నా అంతరంగంలోకి నేను చూసుకొన్నాను. బాల్యంలో క్రికెట్ ఆడేటప్పుడు మా నాన్న చాలా కష్టపడ్డారు. ఏదేమైనా నా కల నెరవేరుతుందని, దేశం తరఫున అత్యున్నత స్థాయి క్రికెట్ ఆడ టం నిజమవుతుందని అప్పుడే గట్టిగా విశ్వసించాను' అని విరాట్ పేర్కొన్నాడు.నిజ జీవితంలోనూ మైదానంలో ఉన్నట్టే ఉంటానని కోహ్లీ తెలిపాడు. ఇతరుల కోణంలో తన అభిప్రాయాలు చూసుకోనని, సొం తంగా పనిచేసుకుంటూ వెళ్తానని వెల్లడించాడు. 'వ్యక్తిగతంగా నేనేం చేస్తానన్నదే నాకు ముఖ్యం. అలాగే మైదానంలోనూ కృషి చేస్తా ను. కొంతమంది ముందు బాగా కనిపించాలని భావి ంచను .నేన లాంటి వ్యక్తిని కాను. అంచనాల విషయానికి వస్తే వాటి గురించి ఆలోచిస్తే భారంగా అనిపిస్తుంది' అని విరాట్ తెలిపాడు.

# అధికారుల స్పందనతో రహదరి ఏర్పాటు



**పల్లెవెలుగు ,గడివేముల:** నాడు నేడు మారని బడి తీరు అనే కథనంతో ఈనెల 9వ తేదీ పల్లెవెలుగు లో వచ్చిన వార్తపై స్పందించి మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం ఉపాధి హామీ పథకం కింద ఉర్దూ స్కూల్ ఎదురుగా ఉన్న కంప చెట్లను తొలగించి విద్యార్థులు వచ్చే విధంగా రహదారి ఏర్పాటు చేశారు అలాగే స్కూల్లో కావలసిన నీటి సదుపాయం పైపంచాయతీ కార్యదర్శి దృష్టికి సమస్యను తీసుకు వెళ్ళడంతో త్వరలోనే మంచి నీటి టాప్ ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు విద్యుత్ బకాయిలు చెల్లించేలా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతున్నట్టు తెలిపారు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు కొనసాగేలా చర్యలు తీసుకుంటామన్నారు మొత్తానికి అధికారులు స్పందించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# నాటుసారా ఊట ధ్వంసం



ఆళ్ళగడ్డ : నల్లమల అటవీ ప్రాంతంలోని అహోబిలం సమీపంలో నాటుసారా ఊటను ధ్వంసం చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు రూరల్ ఎస్ఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు నల్లమల అటవీ ప్రాంతం నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి శుక్రవారం నాటుసారా తయారీ స్థావరంపై దాడి చేసి, నాటుసారా తయారీకి 20 డ్రమ్ములో ఉంచిన సుమారు 4000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడంతో పాటు, నాటు సారా తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి , వారి వద్ద నుండి 20 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# దుకాణాల వేలం..

**పల్లెవెలుగు , గడివేముల:** రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవం సందర్భంగా దుర్గ భోగేశ్వర ఆలయం లోని దుకాణాలకు సోమవారం ఉదయం 11 గంటలకు ఆలయ ఆవరణలో వేలం పాట నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ గోపాలయ్య ఆలయ కార్యనిర్వహణ అధికారి పత్రికా ప్రక టనలో తెలిపారు. ఆసక్తి గల వ్యాపార స్తులు దుకాణాలను నిర్వహించుకో వడానికి డిపాజిట్ కట్టి వేలం పాటలో పాల్గొనాలని 5000 చెల్లించి దేవా దాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వ హించే వేలంలో పాల్గొనాల్సిందిగా ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## నన్ను గెలిపించండి గ్రామాభివృద్ధికి పాటు పడతా

### బుట్ట గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి ఎం నాగేష్ విజ్ఞప్తి



**పల్లెవెలుగు, ఎమ్మిగనూరు:** తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతానని ఎమ్మిగనూరు మండలం కే తిమ్మాపురం గ్రామంలో బి ఎస్ పి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎం నాగేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బి ఎస్ పి పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు జయరాజు, నియోజకవర్గ నాయకులు డి ఎర్రన్న, ఎమ్మిగనూర్ పట్టణ నాయకులు కిరణ్ కుమార్ , బాలరాజు , ప్రవీణ్ కుమార, మైనార్టీ నాయకులు నవాజ్ లతో కలిసి కే తిమ్మాపురం గ్రామం లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. బుట్ట గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. తనను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే శక్తివంచన లేకుండా గ్రామాభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు.

# పంట కోత ప్రయోగం..



**పల్లెవెలుగు , గడివేముల:** మండలం లో బిలకల గూడూరు గ్రామం లో ని రైతుల పొలాల్లోపంట కోత ప్రయోగం శెనగపంట మీద నిర్వహించారు. 5లి5 చదరపు మీటర్లు శెనగపంట పంటను కోసి నూర్పిడి చేసి తూర్పుర పట్టి తూకం వేశారు 5లి5 మీటర్లు శెనగ పంట పంట పంట కోత ప్రయోగం లో మూడు కేజీల ఆరు వందల అరవై గ్రాములు దిగుబడి వచ్చినట్టు ఏకరానికి సుమారు ఆరు క్వింటాళ్ల దిగుబడి రావచ్చని శెనగ పంట కోత ప్రయోగాన్ని నిర్వహించిన జిల్లా గణాంకాల అధికారి బాలాజి నాయక్ పర్యవేక్షించారు .ఆయన మాట్లాడుతూ శెనగపంట గ్రామ సాధారణ దిగుబడి అయిదు నుంచి ఆరు క్వింటాళ్ల వచ్చేదని. వర్షాలు సకాలంలో కురవడం వలన మంచి దిగుబడి వచ్చిందన్నారు ఈ కార్యక్రమం లో మండల సహాయ గణాంకాల అధికారి ఎల్ల గౌడ్, , గ్రామ వ్యవసాయ సహకులు . విజయ రాజు, వాలంటీర్ లు చాంద్ భాష, శివ లింగం, తలారి ఈశ్వరుడు, గ్రామరైతు అబ్దుల్ షకూర్ పాల్గొన్నారు.

# జగనన్న నవరత్నాలు పథకాలు నన్ను గెలిపిస్థాయి

### ఇంటింటా ప్రచారంలో వైసీపీ అభ్యర్థి ఇంటేటి మధులత



**పల్లె వెలుగు,ఏలూరు:** దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి మధులత వైసిపి నాయకులు.గ్రామ పెద్దలు .మహిళలు. యువకుల తో కలిసి మధులత ఇంటింటా విస్తృత ప్రచారం చేశారు.దెందులూరు మండలం కొవ్వలి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని.వైఎస్ఆర్ సర్పంచ్ అభ్యర్థి మధులత తెలిపారు.రాష్ట్ర యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల లో భాగంగా అందరికీ అందే విధంగా వాలంటరీ వ్యవస్థ తో పని చేస్తున్న తీరే తన విజయానికి కారణమని.తన గుర్తు మ మచం గుర్తుపై వేసి సర్పంచ్ గా. తన తోటి వార్డు నెంబర్ ను కూడా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సేవకురాలిగా అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామంలోని అభివృద్ధి పనులు.ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు ఈ ప్రచార కార్యక్రమంలో వైసిపి నాయకులు కాటి సుధాకర్.యువకులు. మహిళలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలను పరిశీలించిన అధికారులు




**పల్లెవెలుగు ,చిట్వేలు :** వైస్ ఛాన్సలర్ టు విలేజ్ కార్యక్రమంలోభాగంగా వైఎస్సార్ ఉద్యానవన కళాశాల, ఆనంతరాజుపేట, అధ్యాపక బృందం నాగవరంపంచాయితిలోని ఉప్పరపల్లిలో శుక్రవారం అరటి, సంపంగి తోటలను పరిశీలించారు. అరటితోటలో ముఖ్యంగా సుగంధం రకమరటిరకంలో పోగాకులద్దెపురుగు, ఆకుమచ్చతెగులునుగుర్తించి దినినివారణకు తయోధికార్బ1గ్రాముమరియువేపనూనె3మిల్లిలిటర్లు లీటరు నీటికీకలిపి పిచికారీ చేయాలనీరైతులకు సూసించారు. సంపంగి తోటల్లో మచ్చతెగులు తొలి దశలో ఉందని దినినివారణకు హెక్షా కొనజోల్2మిల్లిలిటర్లు లిటరునీటికికలిపి పిచికారీ చేయాలని వివరించారు. అలాగే నాగవరం గ్రామంలో న్యూఉట్రీషియన్ గార్డెన్, పుట్టగొడుగుల పెంపకాంన్ని సందర్శించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రూత్ బెనర్జీ, ప్రొపెసర్ స్వరాజ్యాలక్ష్మి, సత్యకల, రైతులుసుబ్రహ్మణ్యం,నాగేశ్వరరావు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



**పల్లెవెలుగు ,రాయచోటి/వీరబల్లి :** నూతన సర్పంచులు ప్రతిఒక్కరు తమ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని వై కా పా నాయకులు మాజి ఎం ఎల్ ఏ ఆకెపాటి అమరనాద్ రెడ్డి పేర్కొన్నారు.నూతనంగా గెలుపొందిన సర్పంచులకు శుక్రవారంమండల కేంద్రమైన వీరబల్లిలో గాలివీటి సోదరులస్వగృహంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ధ్వారా ప్రజలు ఘనవిజయం అందించారన్నారు.ప్రతిఒక్కరు ఈ విషయం గమనించి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసి చూపాలన్నారు. అనంతరం కన్వీనర్రాజేంద్రనాథ్ రెడ్డి మరియు విజయభాస్కర్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులు సాధు గోపీనాథ్ రెడ్డి, గాలివీటి జయరాని,సరస్వతమ్మ, లక్ష్మి,,నేతి ఆంజనేయులు, శంకరమ్మ,నాగులమ్మ, సుబ్బారాయుడు, నాగిరెడ్డి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



**పల్లెవెలుగు, గడివేముల :** ఏటా మాఘశుద్ధ సప్తమిని రథసప్తమి పర్వదినంగా, సూర్య జయంతిగా భక్తజనులు ఘనంగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోంది. ఏడాదికోమారు ఈ రోజున సూర్య భగవానుని నిజరూప దర్శనం భక్తులకు మరపురాని మధురానుభూతిని కలిగించే ఘట్టంగా నిలుస్తోంది.మండల కేంద్రంలోని గని గ్రామం లో కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద వెలసిన సూర్య భగవాన్ దేవాలయం లో శుక్రవారం నాడు స్వామివారికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారికి ప్రీతిపాత్రమైన కొత్తబియ్యంతో చేసిన వంటకమైన పాయసాన్ని స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు మండల వ్యాప్తంగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి రావడంతో ఆలయం కిక్కిరిసింది.

# ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి నిరోషా నరసరావు సిపిఐ



**పల్లెవెలుగు, దేవనకొండ :** దేవనకొండ మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధిని కోరుకునే వారు సిపిఐ బలపరిచిన అభ్యర్థి నిరోషా నరసరావు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల శేఖర్ ఓటర్లకు పిలుపునిచ్చారు గ్రామ సర్పంచ్ అభ్యర్థి నిరోషా తో కలిసి శుక్రవారం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామ సమస్యలపై ప్రజల అవసరం మేరకు సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు గ్రామ ప్రజలు ఓటు విలువ తెలుసుకొని తమను ఆదరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా మండల కేంద్రంలో శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కా రానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు అలాగే విద్య వైద్యం ఉపాధి అవకాశాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. క్రీడలకు అవసరమైన స్థలాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు డి ఎన్ టి హాస్టల్ మోడల్ స్కూల్ సొంత భవనాలు ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్ మద్దిలేటి శెట్టి ఏ ఐ టి యు సి డిప్యూటీ కార్యదర్శి కృష్ణ సిపిఐ మండల కార్యదర్శి నరసరావు సహాయ కార్యదర్శి అఖండ బ్బ సహాయ కార్యదర్శి వెంకటేష్ సిపిఐ నాయకులు నెట్ ఏ కల్ రాజు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యప్రభ వాహనంపై వైకుంఠవాసుడు



**పల్లెవెలుగు, కర్నూలు:** నగరంలోని పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన, సంకల్ బాగ్ హరిహర క్షేత్రంలో కలియుగ ప్రత్యక్షదైవము అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఎనిమిదవరోజు 19/02/2021శుక్రవారం తెల్లవారు జామున 5,గం" లకు ఉదయాస్తమ సేవ, పంచామృత అభిషేకము, అరుణ హోమము, శ్రీవారు రథసప్తమి సందర్బంగా నవనీత(వెన్నతో) వేంకటేశ్వర స్వామిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మహా మంగళహారతి 1500 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం జరిగినది. సాయంకాలం 4.30కు దీపాలంకరణ సాయంకాలం 6 గంటలకు శ్రీవారు సూర్యప్రభ వాహనం మీద ఎన్. ఆర్. పేట, కొత్తపేట, ప్రకాష్ నగర్ పురవీధులలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో వందల మంది భక్తులు పాల్గొని స్వామి వారి సేవకు పునీతులు అయ్యారని కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కళ్లే. చంద్రశేఖర్ శర్మ కార్యదర్శి . రాజశేఖర రావు, బ్రాహ్మణ సంఘం ప్రదాన సలహదారులు మనోహరరావు కమిటి సభ్యులు పూజారులు కె. జి. ప్రభాకర రావు ,కె. విజయ సారధి,యం. రాజేష్ శర్మ, దేవేళ్ల విజయకుమారు , ప్రసన్న , గురురాజగారు,ఉమేష తెలిపినారు.

# ఉద్యోగ సంఘాల " ఐక్యవేదిక చైర్మన్‌గా ఆర్.కె.సూర్య సూర్యనారాయణ

### ఉద్యోగుల అభ్యున్నతే లక్ష్యంగా కార్యాచరణ



**విజయవాడ, ఫిబ్రవరి:** ఉద్యోగ , ఉపాధ్యాయ , కార్మిక , పెన్షనర్ల , కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఐక్య వేదిక ఆర్.కె.సూర్యనారాయణను ఎన్నుకున్నారు.గురువారం గాంధీ నగర్ ఫిల్మ్ ఛాంబర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ అధ్యక్షతన ఉద్యోగ , ఉపాధ్యాయ , కార్మిక , పెన్షనర్ల , కాట్రాక్ట్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడినది . ఈ సమావేశానికి 82 ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధ్యాయ , కార్మిక , పెన్షనర్ల , కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయి . ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి . ఆస్కారరావు కె.ఆర్.సూర్యనారాయణని ఐక్యవేదిక చైర్మన్‌గా ప్రతిపాదించగా సదరు ప్రతిపాదనను సమర్ధించగా సమావేశం కె.ఆర్.సూర్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశంలో 82సంఘాల అధ్యక్ష , కార్యదర్శులు హాజరై ప్రస్తుత ఐక్యవేదిక నిర్మాణంలో తమ వంతు పాత్రను శక్తి వంచన లేకుండా ఉద్యోగ , ఉపాధ్యాయ , కార్మిక , పెన్షనర్ల , కాంట్రాక్టు , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ప్రకటించారు. ఉద్యోగు ఆర్థిక ప్రయేజనాలతో పాటు సమిష్టి ప్రయేజనలకోసం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఏరాజకీయ పక్షాన పని చేయమని తెలిపారు.ఉద్యోగ సంఘాలకు ఆధ్యుడైన అమనగంటి శ్రీరాముల శత జయంతి సందర్భంగా మార్చి10న మరిన్ని ఉద్యోగ శాఖా సంఘాలతో కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు.. ఈ సమావేశంలో ముఖ్యంగా సి.పి.ఎస్. రద్దు , కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ , పి.ఆర్.సి. అమలు వంటి ముఖ్యమైన సుమారు 30 సమస్యలపై సంఘ నాయకులు ఐక్యవేదిక ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తీర్మానించారు . నూతన చైర్మన్ గా ఎన్నికైన కె.ఆర్ . సూర్యనారాయణ మాట్లాడుతూ చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్క రించే దిశగా ఐక్యవేదిక కార్యాచరణ , పనితీరు ఉంటాయని అందులో ఎంతమాత్రము అనుమానం లేదని ప్రకటించారు ! తాము రాజకీయాలకు అతీతంగా ఉద్యోగుల సమస్యల పైనే పోరాడతామని పూర్తి పొలిటికల్ తటాస్థత కలిగి ఉంటామని , త్వరలోనే ఐక్యవేదిక ద్వారా ముఖ్యమంత్రిని కలిసి ఉద్యోగుల సమస్యలపట్ల సానుకూలమైన ప్రకటనలు ఇప్పించడానికి కృషిచే స్తానని ఆయన ఉద్ఘాటించారు . ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘ అధ్యక్షులు జి . ఆస్కారరావుగారు మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్న అనేక శాఖలలో అపరిష్కృతంగా ఎన్నో సమస్యలను త్వరలోనే ఐక్యవేదిక ద్వారా ముఖ్య మంత్రికి నివేదించి ఉద్యోగ , ఉపాధ్యాయ , కార్మిక , పెన్షనర్ల , కాంట్రాక్టు మరియు జెట్ పోర్సింగ్ ఉద్యోగులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు . ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు , నూతనంగా ఎన్నికైన కె.ఆర్ . సూర్యనారాయణను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో 82 సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొత్త వ్యక్తులు కనిపిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం

**గ్రామాల్లో బయటి నుంచి వచ్చిన వ్యక్తులు శనివారం సాయంత్రంలోగా వెళ్లి పోవాలి:సి ఐ శ్రీదర్**

**నిబంధనలు అతిక్రమిస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘన ప్రకారం చటపరమైన చర్యలు తీసుకుంటాం : ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి**





**పల్లెవెలుగు, గోనెగండ్ల:** గోనెగండ్ల పోలీస్ ప్లేషన్ పరిధిలో ఆదివారం 4 వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం లోపు ప్రచార సమయం ముగుసిందని, శనివారం సాయంత్రం లోపు గోనెగండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఇతర గ్రామాల నుండి వచ్చిన కొత్త వ్యక్తులు కనిపిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని గోనెగండ్ల కోడుమూరు సిఐ శ్రీధర్, గోనెగండ్ల ఎస్ ఐ శరత్ కుమార్ రెడ్డి లు హెచ్చరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ ప్రజలకు వివిధ పార్టీ నాయకులకు తెలియజేయడం ఏమనగా మీ గ్రామంలో ఓటు హక్కు లేని వారు, ఎన్నికల ప్రచార నిమిత్తం బయటి నుంచి వచ్చినవారు. శనివారం సాయంత్రం 07:30 గంటల తర్వాత గ్రామంలో ఉండరాదు. వెంటనే గ్రామ నుండి వెళ్లిపోవాలి. గ్రామంలో ఓటు హక్కు ఉన్న వారు కూడా ప్రచార సమయం ముగిసిన తరువాత ప్రచారం చేసినా గ్రామాలలోని వీధులలో మీటింగులు , ప్రచారాలు పెట్టిన అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం అని,అలాగే ఎవరైనా ఓటు హక్కు లేకుండా బయటి వ్యక్తులు గ్రామము లో ఉంటే పంచాయతీ రాజ్ చట్టం, ఎన్నిక నియమావళిని ఉల్లంఘన ఆవుతుందని అట్టి వారి పై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు ఒటింగ్ ప్రారంభం నుండి పూర్తి అయి రిజల్ట్ ప్రకటించే వరకు ఉంటుందని, 21వతేదీ ఎన్నికల ఓటింగ్ పూర్తి అయిన తర్వాత గెలిచిన అభ్యర్థులు ఎవ్వరూ కూడ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించ కూడదని, టపాసులు పేల్చకుడదని, ఊరిగింపులు చేయరాదు అని తెలిపారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘన ప్రకారం చటపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# అవకాశమిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తా

**మెడ బలిమి స్వరూపరాణి సంతోష్ కుమార్**



**పల్లెవెలుగు, ఏలూరు:** దెందులూరు నియోజ కవర్గం పెదపాడు మండలం పాత ముప్పర్రు గ్రామపంచాయతీలో ప్రజాసమస్యల పరిష్కా రానికి తన వంతు కృషి చేస్తానని. గ్రామ అభివృద్ధికి శ్రమ పడతానని. పెదపాడు మండలం వైసిపి సర్పంచ్ అభ్యర్థి మెడ బలిమి సంతోష్ కుమార్ స్వరూప రాణి తెలిపారు. దెందు లూరు ఎమ్మెల్యకొట్టారు అబ్బయ్య చౌదరి సహాయసహకారంతో గ్రామ పెద్దలతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆమె పేర్కొన్నారు.విద్యావంతురాలైన స్వరూ పారాణి గ్రామ సమస్యలు మరియు అభివృద్ధి చేయడంలో చురుకైన పాత్ర పోషిస్తుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామంలో 40 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని అలాగే గ్రామంలో అర్హులైన వితంతు.ఒంటరి మహి ళలకు.దివ్యాంగులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అంద చేస్తున్నామని తెలిపారు.గ్రామంలో అంగన్వాడి భవనాలకు రైతు భరోసా కేంద్రం.సచివాలయం నిర్మాణానికి అనుమతులు లభించాయన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల భాగంగా ప్రభుత్వం నుండి లభించే ప్రతి ఒక్క పథకాన్ని వాలంటరీ వ్యవస్థ తో ప్రజల ముంగిటకు చేస్తున్నామని. అదే తన విజయానికి కారణమని సర్పంచ్ అభ్యర్థి స్వరూపారాణి సంతోష్ కుమార్ ధీమ వ్యక్తం చేశారు.ముఖ్యంగా గ్రామంలో లో ప్రధాన సమస్య అయిన ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు సమస్య ఎక్కువగా ఉందని త్వరలోనే వాటి నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అలాగే వట్లూరు ఫ్లై ఓవర్ కల్వర్టు కం బ్రిడ్జి నిర్మాణం చేయవలసి ఉందని స్వరూపరాణి సంతోష్ కుమార్ తెలిపారు.గ్రామ ప్రజలకు ఉపయోగపడే మంచినీటి చెరువు పూడికతీత పనులు చేపట్టి ఆ చెరువును ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు

# 35వ డివిజన్‌లో వైయస్సార్సీపి గెలుపు ఖాయం



**పల్లెవెలుగు, విజయవాడ:** వైఎస్ఆర్సిపి బలపరిచిన స్థానిక 35వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థు రాలు. బాలసాని మన్నెమ్మ కుమారుడు వైఎస్ఆర్సిపి. రాష్ట్ర సహాయ కార్యదర్శి. బాలసాని కిరణ్ కుమార్ ఆధ్వ ర్యంలో మున్సిపల్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు. వెల్లంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదగా 35వ డివిజన్ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈరోజు రాష్ట్రంలో జగన్ అన్న చేసిన సంక్షేమ పథకాలన్నీ కూడా చాలామంది ప్రజలకు వెళ్లటం జరిగిందన్నారు. గతంలో పాత 41 వ డివిజన్. ఇప్పుడు కొత్తగా 35వ డివిజన్ అయ్యిందని. గతంలో డివిజన్లో వైఎస్ఆర్సిపిలో గెలిచిన మహిళ. ఇప్పుడు టీడీపీ లోకి వెళ్ళింది అన్నారు. ఏ మొహం పెట్టుకొని ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు ఎలా అడుగు తున్నారు అని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తప్పకుండా వైఎస్సార్ సీపీ కి భారీ మెజార్టీ వస్తుందన్నారు. 35వ డివిజన్ లో బాలసాని మన్నెమ్మ కు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానిక 35వ డివిజన్ ప్రజలు మంత్రివర్యుల తో. బాలసాని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వైఎస్ ఆర్సిపి కండవ ధరించి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో 34 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిని బండి పుణ్య శీల. బుల్ల విజయ్ కుమార్. మంగినపూడి కిషోర్. వినయ్. పోలిమెట్ల శరత్ బాబు. పీ చందు. నాగేళ్ల సంగీత్ బాబు. సుజాత. మేరీ రాదా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘం డిమాండ్**



**పల్లెవెలుగు, ఆత్మకూరు :** విద్యార్థి సంఘ కార్యాలయంలో జిల్లా నాయకులు పాలుట్ల రమణ మాట్లాడుతూలి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,, కాస్మోటిక్ ఛార్జీలు అదే విధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర వ్యాప్తంగా రియంబర్స్మెంట్ రాక కళాశాల యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వమని అడగగా మీరు మొత్తం ఫీజు కట్టి తీసుకుని వెళ్ళండి అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది పేద, బడుగు, బలహీన, వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల ఉన్నత చదువులు చదువుకోడానికి అవకాశం కల్పించాలని ,, అదేవిధంగా జీవో నెంబర్ 77 రద్దును ఉప సంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు లేనిపక్షంలో ప్రభుత్వ కార్యాలయాల ఎదుట భారీ ఎత్తున ఆందోళనలకు సిద్ధం అవుతావని ఆయన హెచ్చరించారు.

# పూజారి హైమావతికి ఓటు వేసి గెలిపించండి : మాజీ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

- ఇప్పటి వరకు ఉన్న కుళాయిలు రశీదులు లేని
- కుళాయిలకు ఉచితంగా రశీదులు ఇస్తాం రెండు వేల రూపాయలకె కొత్తగా వేసుకునే కుళాయిలకు డిపాజిట్
- గ్రామంలో వీదిలైట్లు, మురికి కాలువలు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తాం
- తెలుగుదేశం పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి హైమావతి క్యారెట్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ
- అవకాశం ఇవ్వండి...గ్రామాన్ని అభివృద్ధి చేస్తా: సర్పంచ్ అభ్యర్థి హైమావతి





**పల్లెవెలుగు ,గోనెగండ్ల:** మండకేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక సంస్థలు పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా గోనెగండ్ల గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించారు.ఈ రోడ్ షో లో మాజీ కేంద్ర మంత్రి వర్యులు, జాతీయ టిడిపి ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి లు గ్రామంలో పర్యటిస్తూ గోనెగండ్ల గ్రామంలో పంచాయితీ ఎన్నికలలో టిడిపి మద్దతుదారులు అయిన పూజారి హైమావతి క్యారెట్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి గ్రామంలో సర్పంచ్, వార్డు మెంబర్లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గోనెగండ్ల గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గోనెగండ్ల గ్రామంలో రోడ్ షో లో వారు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీరు, అన్ని విధులలో సిసి రోడ్లు,విధిలైట్లు,డ్రైనేజీలు నిర్మిస్తామని,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని, గ్రామంలో అభివృద్ధి పనులు జరగాలంటే విద్యా వంతులైన పూజారి లాయర్ చంద్రశేఖర్ భార్య పూజారి హైమావతి క్యారెట్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని ఓటరు మహాశయులని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రభాకర్ నాయుడు,రమేష్ నాయుడు,చంద్ర శేఖర్,బేతాల బడేసాబ్, రంగముని నాయుడు, నాగరాజు, తిరుపతయ్య, యునూస్,చెన్నల్ రాయుడు బాబు నాయుడు,శ్రీధర్,మాల్దకల్ ,మునిస్వామి, మరేష్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

**అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి మురారి రెడ్డి**





**పల్లెవెలుగు, గోనెగండ్ల:** మండలంలోని అలువాల, హెచ్ కైరవాడి, గోనెగండ్ల గ్రామాలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మిగనూర్ బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మురారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కగ్గోలు హరీష్ బాబులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలువాలగ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కరువ దివాకర్ తో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల తో మాట్లాడుతూ మంచం గుర్తుకు ఓటు వేయాలని,హెచ్ కైరవాడి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పూల అయ్యమ్మ కత్తెర గుర్తు కు ఓటు వేయాలని, గోనెగండ్లలో సర్పంచ్ అభ్యర్థిగా పూజారి కృష్ణవేణి బుట్ట గుర్తులపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ల ను కోరారు.మండలంలో బిజెపి బలపరచిన అల్వాల సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న దివాకర్ మంచం గుర్తు, కైరవాడి గ్రామములో పూల అయ్యమ్మ కత్తెర గుర్తు, గోనెగండ్లలో కృష్ణ వేణి బుట్ట గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ వేసి గెలి పించాలని ఆయన కోరారు.అలాగే పెద్దనేలటూరులో సర్పంచ్ అభ్యర్థి బుక్కపోగు విశ్రాంతమ్మ ను,మండ లంలోని పంచాయితీ లలో బిజెపి బలపరచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు సర్పంచులకు రావని కేవలం కేంద్రం నుంచి వస్తు న్నాయని, ఇది ప్రజలు గుర్తించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల బిజెపి మండల అధ్యక్షులు వీరారెడ్డి, అల్వాల బిజెపి కార్యకర్తలు నరసింహుడు, లక్ష్మణ్, కైరవాడి లో మల్లికార్జున, గోనెగండ్లలో రవి నాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షత నిర్మూలనకు పాటు పడదాం





**పల్లెవెలుగు, బనగానపల్లె:** మండలం రామకృష్ణాపురం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణనానికి చెందిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు లాయర్ చక్రవర్తి సహాయంతో జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎస్ బ్రహ్మానంద అచారి ఆధ్వర్యంలో రెండు అంగనివాడి సెంటర్లో ఆరోగ్య సూత్రాలు పాటించిన గర్భవతులకు చిన్నారులకు బహుమతులు , మహిళ విద్య అవగాహన పరిరక్షణ లింగ వివక్షత నిర్మూలన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సదస్సు ఉద్దేశించి బ్రహ్మానంద అచారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు మగ పిల్లలు కావాలని లింగ వివక్షత కు పాల్పడుతున్నారు దీని నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటు పడలని కోరారు తల్లిదండ్రులు తమ పిల్లలు అడ మగ అనే లింగ వివక్షత చూపకుండా ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరారు బృహ హత్యల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరారు తల్లిదండ్రులు లింగ వివక్షత కు పాల్పడటం వల్ల అడ మగ నిష్పత్తి 900/1000 పడిపోయిందని విచారం వ్యక్తం చేశారు రామకృష్ణ ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం డి. హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వం బాలిక విద్యను ప్రోత్స హిస్తుంది మగ పిల్లలతో సమానంగా అడ పిల్లలను చదివించాలని కోరారు రామకృష్ణపురం గ్రామం ఏఎన్ఎమ్ ఎలిజి బిత్ మాట్లాడుతూ స్రీలు మంచి పౌషట కాహారం స్వీకరించాలని అలాగే మేము డాక్టర్లు చెప్పే ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు బృహ హత్యల చట్ట రీత్యా నేరం అని అన్నారు ఉపాధ్యాయుడు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మిద్దాం అని అన్నారు అంగడి వాడి టీచర్ రాధమ్మ భారతి మాట్లాడుతూ మా సెంటర్లో ఈలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు లాయర్ చక్రవర్తి కి కృతజ్ఞతలు చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల పెచ్ఎం హుస్సేన్ రామకృష్ణపురం గ్రామం ఏఎన్ఎమ్ ఎలిజి బీత్ ఉపాధ్యాయుడు లక్ష్మి నారాయణ అంగడి వాడి టీచర్ రాధమ్మ భారతి అషవార్కర్ మమత పుష్పవతి గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు బ్రహ్మానంద అచారి బహుమతులు బిస్కెట్స్ పాకెట్స్ పంపిణీ చేశారు.

# చర్చి నిర్మాణంపై చర్యలు తీసుకోండి : ముస్లిం సోదరులు





**పల్లెవెలుగు , గడివేముల:** గడివేముల గ్రామంలోని ముస్లిం కమ్యూనిటీ నివాస ప్రాంతాలు ఉర్దూ స్కూల్ పరిసరాల్లో కొంతమంది భూమి కొనుగోలు చేసి చర్చి నిర్మాణం చేపడుతున్నారని నిర్మాణం చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని శుక్రవారం నాడు ముస్లిం సోదరులు ర్యాలీగా వచ్చి తాసిల్దార్ నాగమణి ఏ ఎస్సై వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి తారకేశ్వరి కి వినతిపత్రం ఇచ్చారు గతంలో కూడా ముస్లిం కాలనీలో కొంతమంది చర్చి నిర్మాణం చేపట్టాలని చూశారన్నారు కనీసం ఒక్కరు కూడా క్రైస్తవ సోదర లేనిచోట ముస్లిం సమాజానికి సంబంధించిన ప్రాంతాల్లో చర్చి నిర్మాణం వల్ల గ్రామంలో సమస్యలు చెలరేగే అవకాశం ఉందని మతపరమైన సున్నితమైన అంశాలు ముడిపడి ఉన్న ఇటువంటి కార్యకలాపాల పై అధికారులు చర్యలు తీసుకోవాలని విన్నవించినట్టు ముస్లిం మత పెద్దలు తెలిపారు దీనిపై స్పందించిన అధికారులు చర్యలు తీసుకుంటామని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పల్లెవెలుగు
తెలుగు దిన పత్రిక

శనివారం, 20 ఫిబ్రవరి, 2021

# ఎన్నికల పోలింగ్ కేంద్రం ఆకస్మిక తనిఖీ

- జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కిరప్ప
- పి కోటకొండ గ్రామం ఎన్నికల పోలింగ్ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
- ఎక్కడ కూడా చిన్నపాటి సంఘటన చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఉండాలి





**పల్లెవెలుగు, కర్నూలు:** నాలుగో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ మండల పరిధిలోని పి కోటకొండ గ్రామం ఎన్నికల పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎస్పీ పకీరప్ప ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది గ్రామపంచాయతీ నాలుగో విడత ఎన్నికలు ఫిబ్రవరి 21 తేదీన జరగబోతున్న పి కోటకొండ గ్రామం ఎన్నికల పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కిరప్ప ఐపీఎస్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అక్కడి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా లో ప్రశాంతంగా ముగిసాయి అన్నారు అదే స్ఫూర్తితో అందరూ బాగా పని చేయాలన్నారు స్థానికేతరులు కొత్త వ్యక్తులు ఎన్నికలతో సంబంధం లేని వ్యక్తులు గ్రామాల్లో సంచరించకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఎస్పీ వెంట మండల తాసిల్దార్ శ్రీమతి ఇంద్రాణి సి ఐ డి వి నారాయణ రెడ్డి మండల ఎస్సై నరసింహులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులకు డుమ్మా కొడితే సస్పెన్షన్ : కలెక్టర్ వీరపాండియన్

**పల్లెవెలుగు, కర్నూలు:** శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ ఎన్నికల వార్ రూమ్/కంట్రోల్ రూమ్ లో నాలగవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పోలింగ్ మ్యాన్ పవర్ పిఓ, ఓపిఓలకు ఆర్డర్స్ అందజేతపై అన్ని శాఖల హెచ్ఓడి లతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్.లిఎన్నికల విధులకు గైర్హాజరు అయ్యే వారిని సస్పెండ్ చేయడంతో పాటు, క్రిమినల్ కేసులు కూడా బుక్ చేయిస్తాం: జిల్లా అధికారులతో కలెక్టర్ వీరపాండియన్, జాయింట్ కలెక్టర్ (ఆసరా మరియు సంక్షేమం) సయ్యద్ ఖాజా మోహిద్దీన్, సీఈఓ జిల్లా పరిషత్ వెంకట సుబ్బయ్య, జిల్లా స్థాయి నోడల్ కమిటీల అధికారులు తదితరులు పాల్గొన్నారు. 4వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఈ నెల 21న జిల్లాలో అదోని రెవెన్యూ డివిజన్ లో 14 మండలాల పరిధిలో ఉన్న 292 గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ , ఓట్ల లెక్కింపు విధులకు వివిధ శాఖల నుండి మొత్తం 8778 మంది ఎన్నికల సిబ్బందిని (3652 పిఓలు, 5126 మంది ఓపిఓ లు) విధులకు హాజరు కావాలని డ్యూటీ ఆర్డర్ ఇచ్చాము: కలెక్టర్ వీరపాండియన్లి3652 మంది పిఓలలో 90 శాతం మందికి, 5126 మంది ఓపీఓలలో 95 శాతం మందికి ఎన్నికల డ్యూటీ ఆర్డర్ అందజేసినట్లు ఆయా శాఖల జిల్లా అధికారులు సంతకం పెట్టి నివేదికలను ఇవ్వడం సంతోషకరమని..అయితే 100 శాతం మందికి శుక్రవారం రాత్రి లోపు ఎలెక్షన్ డ్యూటీ ఆర్డర్ సర్వ్ చేసి, వారితో ఆర్డర్ ముట్టినట్లు



రసీదులను కూడా తీసుకోవాలని..అందరూ సిబ్బంది వందకు వంద శాతం ఆయా మండలాల ఎంపిడిఓ ల వద్ద ఈ నెల 20 న ఉదయం 10 గంటలకు తప్పనిసరిగా హాజరు అయ్యేలా ..హాజరు పట్టీ తీసుకుని శనివారం ఉదయం 11 గంటల లోపు తనకు రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వీరపాండియన్. ఎన్నికల విధులకు ఎవరైనా డుమ్మా కొడితే సస్పెన్షన్, క్రిమినల్ కేసులు తప్పవని అందువల్ల.. జిల్లా అధికారులు ముందుగానే సంబంధిత సిబ్బందికి తెలియజెప్పాలి: కలెక్టర్ వీరపాండియన్ అదేశం.

# పోలింగ్ కేంద్రాలని అందుబాటులో ఏర్పాటు చేయండి

- జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు

**పల్లెవెలుగు, కర్నూలు:** కర్నూల్ నగరంలోని 29వ డివిజన్ పరిధిలో 8 పోలింగు కేంద్రాలు రెండు నుండి ఐదు కి.మీ. దూరం పెట్టారని ఆ పోలింగ్ కేంద్రాలను దగ్గరగా ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ కోరింది.ఆయా పోలింగ్ కేంద్రాలను దగ్గరగా పెట్టాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా కలెక్టర్ వీరపాండియన్ కి జిల్లా అధ్యక్షులు పొలంకి రామస్వామి అధ్వర్యంలో భాజపా రాష్ట్ర నాయకులు పూల రంగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబాల ప్రభాకర్ రెడ్డి ,వెంకట హరి, బిజెవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరెడ్డి దినేష్ రెడ్డి, ఓబిసి మోర్చా నాయకులు మురళీ లు జిల్లా కలెక్టర్ ని కలిసారు. వారు కలెక్టర్ కివినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.పోలింగ్ స్టేషన్ డ్రాఫ్ట్ లిస్టు ప్రకారం 29వ డివిజన్ ఓటర్లకు గల 8 పోలింగ్ స్టేషన్లు అన్నికూడా కల్లూరు లోని జె.పి హైస్కూల్ లో పెట్టారని ఓటర్లకు ఇవి చాలా దూరం మని ,రెండు నుండి ఐదు కిలోమీటర్లు దూరంలో మూడు, నాలుగు వార్డులు దాటించి పెట్టారని ఆయన దృష్టి కి తీసుకెళ్ళారు.అలాగే ఈ డివిజన్ శరీన్ నగర్ నుంచి గుత్తి పెట్రోల్ బంకు దాటి, ఆర్టీసి కాలనీ, వెంకన్న బావి, రాగమయూరి దాటి లక్ష్మీపురం రోడ్ వరకు ఉందని అలాగే మరికొంత మంది ఓటర్లు, లక్ష్మీపురం, పందిపాడు గ్రామాలకు చెందిన వారున్నారని డ్రాఫ్ట్ లిస్టులో కేవలం రెండు కి.మి. అని వ్రాశారని రాగమయూరి,లక్ష్మీపురం రోడ్డు కల్లూరుకు ఐదు కి.మి. ఉందని కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్ళారుదీని వలన ఓటర్లు ఓటు వేయడానికి ముందుకురారని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని అన్నారు.8 పోలింగ్ స్టేషన్లను ఓటర్లకు అనుకూలంగా దగ్గర దగ్గర ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కాలనీలో, అనేక ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలున్నాయని తెలిపారు. ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, ఓటర్లకు న్యాయం చేయాలని కోరారు.అలాగే కర్నూల్ నగరపాలక సంస్థ ఎన్నికల్లో భాగంగా గతంలో వేసిన నామినేషన్లలో కొన్ని చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని అవి హడావిడిలో జరిగాయని 17వ డివిజన్ లో ఒకటి, రెండు పార్టీల వారి నామినేషన్లలో జరిగిన పొరపాట్లను విచారించి సానుకూలంగా స్పందించి, అందరిని అనుమతించెట్లు చూడాలని కోరారు.అదేవిధంగా 27వ డివిజన్ లో మా బి.జి.పి అభ్యర్థి శ్రీమతి సోమిశెట్టి శిరీష అది హడావిడిలో పెద్దగాఅఫిడవిట్ లో సంతకం చేయలేదని తిరస్కరించారని తెలిసిందని దయచేసి 17వ డివిజన్ మాదిరి ఈమె నామినేషన్ కూడా తిరస్కరించకుండా చూడగలరని కోరారు. అలాగే ఇతర డివిజన్లలో కూడా చిన్న చిన్న తప్పులు ఏ పార్టీ వారు చేసిన తిరస్కరించవద్దని కోరారు.



# నిర్దేశిత సమయంలోపు హాజరు వేయాలి

## నగర స్వచ్ఛత మెరుగుకు వార్డు శానిటరీ కార్యదర్శులు కృషి చేయాలి

**పల్లెవెలుగు, కర్నూలు:** నగరంలోని అన్ని శానిటరీ డివిజన్లల్లో ప్రతి రోజు తెల్లవారుజామునే నిర్ధేశించిన సమయంలోపే విధులకు వచ్చే పారిశుధ్య కార్మికులకు హాజరుప ట్టికను వేయాలని నగర పాలక కమిషనర్ డి.కె.బాలాజీ వార్డు శానిటరీ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. స్థానిక మూడవ శానిటరీ డివిజన్ పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు ప్రతి రోజు పాతబస్తీ జిమ్మిచెట్టు వద్ద మస్టర్ ప్రక్రియ(మస్టర్ అనగా కార్మికులకు హాజరు వేయడం, వారికి రోజూ వారి పారిశుధ్య పనుల అప్పగింత) జరుగుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున 5.30 గంటలకు కర్నూలు నగర పాలక కమిషనర్ డి.కె.బాలాజీ పాతబస్తీ జమ్మిచెట్టు వద్ద వార్డు శానిటరీ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఈ ప్రక్రియ ఎలా నిర్వహిస్తున్నారు? పారిశుధ్య కార్మికులకు సమయానికి హాజరు వేస్తున్నారా లేదా అని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డివిజన్లల్లో జరిగే డ్రైనేజీ పూడికతీత పనులను ఎప్పటికపుడు రికార్డుల్లో నమోదు చేయాలని, అలాగే సంబంధిత శానిటరీ సిబ్బంది వాటిపై డిసిల్ట్ చేసినట్లు స్థానికుల నుంచి సంతకాలను పెట్టించుకోవాలని సూచించారు.



# నాలుగవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోండి
- ఓటర్లకు విజ్ఞప్తి చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్



**పల్లెవెలుగు, కర్నూలు:** జిల్లాలో నాలుగవ విడత పంచాయతీ ఎన్నికలను ఈ నెల 21న (ఆదివారం) నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్ శుక్రవారం ఓ పత్రిక ప్రకటనలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటీ జి.వీరపాండియన్ మాట్లాడుతూ 14 మండలాలలో 292 గ్రామ పంచాయతీలు, 3,064 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇప్పటికే 27 పంచాయతీ సర్పంచు, 869 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి అన్నారు. 265 గ్రామ పంచాయతీలలో సర్పంచు, 2177 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికలు జరగనున్న 265 గ్రామ పంచాయతీలలో సర్పంచు స్థానాలకు 844 మంది, వార్డు స్థానాలకు 5,232 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నాలుగవ విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ ఆఫీసర్ లు స్టేజ్ 2- 292, జోనల్ ఆఫీసర్లు 52, రూట్ ఆఫీసర్లు 96, మైక్రో అబ్జర్వర్లు 122, ప్రెసిడింగ్ ఆఫీసర్లు 3,627, ఓపిఓలు 5,127, వెబ్ కాస్టింగ్ 40, వీడియో గ్రాఫర్స్ 123 మంది సిబ్బందిని కేటయించామన్నారు. 2854 పోలింగ్ కేంద్రాలలో 6,09,347 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 376 పోలింగ్ కేంద్రాలను హైపర్ సెన్సిటివ్, 1078 పోలింగ్ కేంద్రాలను సెన్సిటివ్ గా గుర్తించామన్నారు. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఎన్నిక నిర్వహించేందుకు 22,690 మాస్కులు, 3,310 హ్యాండ్ శానిటైజర్లు, 418 థర్మల్ స్కానర్లు, ఫేస్ షీల్డ్ 8,300, 8,300 హ్యాండ్ గ్లోజ్ లు అందుబాటులో ఉంచమన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. అనంతరం ఎన్నికల ఫలితాలను విడుదల చేస్తామన్నారు. అదే రోజు ఉప సర్పంచు ఎన్నిక నిర్వహిస్తామన్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా, నిజాయితీగా పారదర్శకంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఓటర్లు 4వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు, భయాందోళనలకు గురి కాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కమిషనర్‌ను కలిసిన సిఐ

**పల్లెవెలుగు, ఆళ్ళగడ్డ:** ఆళ్ళగడ్డ నగర పంచాయతీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కిషోర్ ను ఆళ్ళగడ్డ సీఐ సుబ్రహ్మణ్యం,పట్టణ ఎస్ఐ రామిరెడ్డి లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజే శారు.పట్ట ణంలోని నగర పంచాయతీ కార్యాల యానికి వచ్చిన సీఐ ఎస్ఐలు కమిషనర్ కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కమిషనర్ ఆళ్లగడ్డ పట్టణంలో పోలీస్ శాఖకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసు కున్నారు.



# ఎన్‌డబ్ల్యూపీలో ఉత్సాహం..

**పల్లెవెలుగు,కర్నూలు:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నగరంలోని వివిధ వార్డులకు చెందిన మహిళలు నేషనల్ ఉమెన్స్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎస్.హసీనాబేగం అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎన్‌డబ్ల్యూపీ జిల్లా అధ్యక్షురాలు హసీనాబేగం సమక్షంలో 50 మంది మహిళలు పార్టీ ఖండువా ధరించారు. ఈ సందర్భంగా హసీనాబేగం మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం... పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ కర్నూలు జిల్లా ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎస్.మేరి, సురేఖ, సుజాత, విజయమ్మ, శరిన్ నగర్ కి చెందిన ఎస్.సుజాత, కె.శోభ విధ్య నగర్, పి.ప్రమవతి విధ్య నగర్, పి.అరోగమ్మ శారిన్ నగర్, టి.విజయమ్మ శ్రీరామ్ నగర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ శ్యామ్ ప్రసాద్

**పల్లెవెలుగు, కర్నూలు:** స్థానిక మద్దూర్ నగర్ లోని ఎక్సెల్ అకాడమీ కళాశాలలో బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ శ్యామ్ ప్రసాద్ కి , నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు ,విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపకులు జె లక్ష్మీ నరసింహా యాదవ్ కి ఎంబీబీఎస్ సీట్ల భర్తీని రాజ్యాంగబద్ధంగా భర్తీ చేయాలనే రిజర్వేషన్ల తూట్లు పొడుస్తూ రిజర్వేషన్ విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుంది అని పోరాటం మొదలు పెట్టి గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమం చేసి విజయం సాధించిన లక్ష్మి నరసింహ యాదవ్‌లికి జీవో అమలు చేసినటువంటి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ శ్యామ్ ప్రసాద్‌లి కి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి భరత్ కుమార్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ..ఈ సందర్భంగా వీసీ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టంతో ఉన్నత విద్యలో చదవాలని ఉన్నత విద్య కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఎంబీబీఎస్ సీట్ల భర్తీని కూడా రాజ్యాంగబద్ధంగా భర్తీ చేస్తున్నా మని తెలిపారు. అనంతరం విద్యార్థి సమైక్య వ్యవస్థాపకులు లిజె లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం వారి ఉన్నత విద్యకు ఆర్థికం అడ్డురాకూడదని ఉద్దేశంతో ఎన్నో రూపాలలో పోరాటం చేస్తూ పోలీసుల లాఠీలకు కేసులను లెక్కచేయకుండా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని పోరాడి సాధించామని తెలిపారు అధైర్యపడకుండా ఎంసెట్లో సీటు పొందిన ప్రతి విద్యార్థి ఒక్కరూపాయి ఫీజు చెల్లించకుండా ఎంబీబీఎస్ కానీ ఇంజినీరింగ్ విద్యను ఉచితంగా చదువుకోవచ్చని తెలిపారు .ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఈ సందర్భంగా గుర్తుచేశారు విద్యార్థులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా చదువు కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా నాకు ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు పలుకుతానని తెలిపారు మీరు ఉన్నత విద్య చదువు కోసం ఎన్ని పోరాటాలు అయినా చేస్తానని తెలిపారు ఎటువంటి ఆంక్షలు షరతులు లేకుండా ఇన్కమ్ సర్టిఫికేట్ ఉన్న ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్లు ఫీజు రీయంబర్స్మెంట్ మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అనంతరం వీసీ శ్యాం ప్రసాద్, జె లక్ష్మీ నరసింహ యాదవ్ కి పూలమాల మరియు శాలువతో సత్కరించారు జరిగింది ఈ కార్యక్రమంలో కులాల ఐక్య వేదిక అధ్యక్షులు తీసేసుకుని విద్యార్థి సమాఖ్య నాయకులు హేమసుందరరెడ్డి రాజేష్ గౌస్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు ..



Editor , Publisher, Printer & Owner : **M. KRUPAVARAM,** Door NO. 46/788A, 1st Floor, Opp III Town Police Station, Budhawar Peta, Kurnool 518002, A.P.
Printed at : Narendra Printers, 64/156, Near Municipal Open Air Theatre, S.Nagappa Street, Kurnool - 518 001, *pallevelugu999@gmail.com*, Phone No: 08518 - 279555. Regd : RNI No. APTEL/2013/48484